తొలి తెలుగు విశ్వవిద్యాలయ వారపత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్



www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231



గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య బట్టు గంగారావు
కుల సచివులు

సంపాదకులు
డా. తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్



09 జనవరి 2021 | ప్రత్యేక సంచిక | పుటలు : 16


## ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం

# వార్షిక ప్రగతి నివేదిక !

**(10 జనవరి 2020 నుంచి 09 జనవరి 2021 వరకు )**



## ప్రణుతి

ఉభయగోదావరి జిల్లాల ప్రజల విద్యాభివృద్ధికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన మాన్యులు, మహనీయులు స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు, స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు గారు. విశ్వవిద్యాలయం వారిరువురి ఆత్మ ! వారందించిన స్ఫూర్తితో, వారి ఆశయాల్ని నెరవేర్చటమే మనం చేయగలిగిన పని. అదే వారికిచ్చే ఘన నివాళి!! - నన్నయవాణి



'కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి' అంటారు అబ్దుల్ కలాం. 'కలలు సాకారం కావాలంటే నిద్రపోకండి' అంటారు గోథె పండితుడు. మనమున్న చోటుకి మనం ఉండాలనుకునే చోటికి మధ్యనున్నదే కలలలోకం. గొప్ప స్వాప్నికులు కనే కలలు ఎప్పుడూ ఫలిస్తాయి. దేని గురించి ఆలోచించి దానిని నమ్మగలుగుతామో అదే సాధ్యమవుతుందనేది నిజం.



*శిఖరాన్ని చేరుకునేందుకు సులభమైన మార్గమేదీ లేదు అధిరోహించటానికి పరిశ్రమించటమే. ప్రతివారిలోనూ ఒక కొత్త ఆవిష్కరణను సృజించే సామర్థ్యం ఉంటుంది. అది వారితోనే ప్రారంభమవు తుంది. తద్వారా ఒక కొత్త విజయం రూపొందుతుంది. దానికి వారే ఒక లోతైన చారిత్రక చైతన్యం!!*

*ఆ చైతన్యమే నేడు విశ్వ విద్యాలయానికి ISO యోగ్యతాపత్ర సాధన, NAAC విద్యాప్రమాణాల మదింపు వైపునకు నడిపిస్తోంది. ISO సాధన పూర్తయింది. NAAC వైపునకు ప్రయాణం మొదలైంది. **'నేను వచ్చింది నా కోసంకాదు, మనమందరమూ కలసి ఒక్క దిక్కుకు నడుద్దామని'** అన్నారు కవి శేషేంద్ర శర్మ. కలసి నడుస్తూ విజయాల్ని సాధించడమే భారతీయ విజ్ఞాన పరంపర మనకిచ్చిన స్ఫూర్తి!!!*

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య మొక్కా జగన్నాథరావు బాధ్యతలు స్వీకరించి ఒక ఏడాది గడిచింది. ప్రపంచమంతా కోవిడ్ సంక్షోభంతో ఉన్న కాలంలో విశ్వవిద్యాలయాన్ని విద్యాపరమైన, విజ్ఞాన పరమైన ప్రగతి వైపు నడిపించేందుకు వినూత్న విధానాలతో, సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పరీక్షల నిర్వహణ,వెబినార్స్, ఫ్యాకల్టీ డవలెప్మెంట్ ప్రోగ్రామ్స్, ఆన్లైన్ తరగతులను సమర్థవంతంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని సిబ్బందిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఎంతో ప్రతిష్టాత్మకమైన ISO గుర్తింపు సాధించేందుకు కృషిచేశారు. ప్రస్తుతం 2021లో NAAC లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.వారి ఆలోచనలకు, అభివృద్ధి కార్యక్రమాలకు అందరి సహాయ సహకారాలు అందిస్తున్నారు.విశ్వ విద్యాలయం ప్రగతి పథంలో నడుస్తున్న సందర్భంగా నన్నయవాణి అందిస్తున్న ఏడాది అభివృద్ధి కార్యక్రమాల ప్రత్యేక సంచిక!!

## ఉపకులపతిగా ఆచార్య మొక్కా జగన్నాథరావు బాధ్యతలు స్వీకరణ

**మీడియాసెల్, 10.01.2020 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా ఆచార్య మొక్కా జగన్నాథరావు బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భూగర్భ శాస్త్రం ( జియాలజీ ) విభాగంలో ఆచార్యునిగా విశిష్ట సేవలందించారు. ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యామండలి సూచనల మేరకు ఈ నియామకం జరిగింది . అమెరికాలోని అలాస్కా విశ్వ విద్యాలయం నుంచి ఎం ఎస్.పట్టా పొందారు. విశాఖపట్నం - భీమునిపట్నం సముద్ర తీరం ప్రాంతంలోని అవక్షేప శిధిలాలపై పరిశోధనలు పూర్తి చేశారు . 2009 లో న్యూఢిల్లీ లోని ప్రముఖ సంస్థచే ఉత్తమ పౌర పురస్కారం అందుకున్నారు . ఇంతవరకూ ఈయన నేతృత్వంలో 17 మంది పరిశోధకులు పిహెచ్ డి లు అందుకున్నారు.



## మొక్కవోని పట్టుదలతో పని చేస్తాం : వీసీ

ఘనంగా నన్నయ సంక్రాంతి సంబరాలు. విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించుకోవడమే నిజమైన సంక్రాతి. ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు హాజరై భోగిమంటను వెలిగించి సంక్రాంతి సంబరాను ప్రారంభించారు. విద్యార్థులు గొబ్బెమ్మలను ఏర్పాటు చేసి నృత్య ప్రదర్శనలు చేసారు. అలాగే గంగిరెద్దులు, పిట్టలదొర వేషదారణలతో ప్రదర్శనలు నిర్వహించారు.

సత్యాన్ని త్రికరణ శుద్ధిగా నమ్మితే విజయం తథ్యం. నెమ్మదిగానైనా సరే, మనం జయించక తప్పదు.

## ❀ జనవరి ❀



## ఘనంగా గణతంత్ర దినోత్సవం

**జనవరి 26 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి పాటు పడాలని అన్నారు. దేశాభివృద్ధికి పాటుపడిన నాయకులను, సంఘసంస్కర్తల జీవితాలను గురించి నేటి తరం యువత తెలుసుకోవాలని వారి మార్గంలో పయనించాలని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలను పూర్తిగా అందుకోవాలని విధులను, బాధ్యతలను గుర్తెరిగి ఉత్తమ పౌరులుగా యుతవరం ముందుకు సాగాలని సూచించారు.

### అజేయకల్లం ఐఏఎస్‌ను కలిసిన వీసీ



**జనవరి 31 :-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు అజేయకల్లం ఐఏఎస్ ను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మర్యాదపూర్వకంగా కలిసారు. సంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలో "సెంటర్ ఫర్ వేదిక్ స్టడీస్"ను ప్రారంభించాలని అజేయకల్లం వీసీ కి సూచించారు.

# నన్నయ రిజిస్ట్రార్‌గా ఆచార్య బట్టు గంగారావు నియామకం



**జనవరి 25 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్ గా ఆచార్య బి.గంగారావు నియమితులయ్యారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు రిజిస్ట్రార్ గా ఆచార్య బి.గంగారావును నియమిస్తూ ఉత్తర్వులను అందజేసారు. ఎంతో విశిష్ట అనుభవం కలిగిన డా.బి.గంగారావు విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడాలని వీసీ పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. డా.బి.గంగారావు ఆంధ్రవిశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో 1994 అసోసియేట్ ప్రొఫెసర్ గా తన వృత్తిని ప్రారంభించారు. 2002లో ప్రొఫెసం గా ఎదిగారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ గా మూడేళ్ళు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా మూడేళ్ళు, ఫ్యాకల్టీ చైర్మన్ గా మూడేళ్ళ పాటు బాధ్యతలు నిర్వహించారు. 2005 నుండి 2010 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, అకాడెమిక్ సెనేట్ సభ్యులుగా వ్యవహరించారు. పరిశోధనలో నిష్ణాతులుగా ఉన్న డా.గంగారావుకు 106 జాతీయ, అంతర్జాతీయ ప్రచురణలు ఉన్నాయి. భారతదేశం, విదేశాలలో అనేక సదస్సులు, సింపోజియమ్స్‌కు హాజరయ్యారు. ఆచార్య గంగారావుకు 2012లో ఏపి ప్రభుత్వం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును ప్రదానం చేశారు. జూలై నుండి డిసెంబర్ 2007 వరకు ఆస్ట్రేలియాలోని సదరన్ క్రాస్ యూనివర్సిటీ లిస్మోర్ లో ప్రోస్ట్ డాక్టోరల్ స్టడీస్ పూర్తి చేసినందుకు ఆయనకు ఎండీవర్స్ రీసెర్చ్ అవార్డు లభించింది. గంగారావు మార్గదర్శకత్వంలో 45 మంది విద్యార్థులు ఫార్మసీలో పిహెచ్.డి లు చేసారు. అలాగే 70 మంది విద్యార్థులు ఎం.ఫార్మ్ లో ప్రాజెక్టులకు మార్గనిర్దేశం చేసారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో తన విద్యా, పరిపాలనా అనుభవాన్ని పరిశీలించి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా వీసీ మొక్కా జగన్నాథరావు నియమించారు. ఉత్తర్వులు అందుకున్న అనంతరం గంగారావు రిజిస్ట్రార్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. గంగారావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## గవర్నర్ ను కలిసిన వీసీ మొక్కా జగన్నాథరావు

**జనవరి 20 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందను వీసీ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం గవర్నర్ కార్యాలయంలో గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ను కలిసి స్నాతకోత్సవానికి హాజరుకావాలని కోరారు. జనవరి 24వ తేదీన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి సంబంధించి ఆహ్వాన పత్రికను అందజేస్తారు.



# ఘనంగా నన్నయ స్నాతకోత్సవం

## హాజరైన గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్



**జనవరి 24 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ 11 మరియు 12 స్నాతకోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ కన్వేన్షన్ సెంటర్ సమీపంలో గౌరవ వందనాన్ని స్వీకరించారు. కన్వెన్షన్ సెంటర్ వద్ద ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు, ఆర్.జి.కె.యు.టి చాన్సలర్ ఆచార్య కె.సి.రెడ్డి మరియు విశ్వవిద్యాలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడే మొక్కను నాటి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. స్నాతకోత్సవ రోప్ ను ధరించి స్నాతకోత్సవ మందిరానికి చేరుకున్నారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రగతి నివేదికను సమర్పించారు. విశ్వవిద్యాలయం 435 అనుబంధ కళాశాలతో రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో విస్తరించి దాదాపు లక్షకు పైగా విద్యార్థులను కలిగి ఉందన్నారు. ప్రతీ మూడు సంవత్సరాలకు ఒక సారి పాఠ్యాంశాలను విశ్వవిద్యాలయం సమీక్షిస్తుందని తెలిపారు. విద్యతో పాటు క్రీడాలలోను ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలోనూ విశ్వవిద్యాలయం మంచి ప్రగతిని సాధిస్తుందని వివరించారు. రానున్న కాలంలో మరింత నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పరిశోధనపై మరింత దృష్టి సారిస్తాన్నారు. అత్యవసరంగా విశ్వవిద్యాలయంలో పరిశోధన సదుపాయాలను, మౌళిక సదుపాయలను మెరుగుపరచవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆర్.జి.కె.యు.టి చాన్సలర్ ఆచార్య కె.సి.రెడ్డి కి నన్నయ విశ్వవిద్యాలయం తరుపున గౌరవ డాక్టరేటును గవర్నర్ ప్రదానం చేసారు. అలాగే 8 మందికి స్వర్ణ పతకాలు, 6కి పిహెచ్.డి లు 567 మందికి పట్టాలను ప్రదానం చేసారు. పట్టబద్రుల వినూత్న ఆలోచన దేశానికి ఎంతో అవసరమని దేశానికి పర్యావరణానికి అది మరింత మేలు చేస్తుందని గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అన్నారు. విశ్వవిద్యాలయ కులపతి, గవర్నర్ బిశ్వభూషన్ కీలక ఉపన్యాసం చేస్తూ భారత ప్రభుత్వం అమలు చేస్తున్న మేకిన్ ఇండియా, స్కిల్ ఇండియా, స్టాట్ అఫ్ ఇండియా, ఫిట్ ఇండియా కార్యక్రమాలను తన ప్రసంగంలో ఆయన ప్రస్తావిస్తూ దేశం కోరుకుంటున్న పై లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గుణాత్మక విద్యను అందించేందుకు చర్యలు చేపడుతుందని చెప్పారు. ప్రపంచ దేశాలలో గొప్పదైన భారత రాజ్యాంగం ప్రతీ పౌరునికి కొన్ని ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని చెప్పారు. అయితే పౌరులు ఆ హక్కులను వినియోగించుకుంటూ బాధ్యతలను విస్మరిస్తున్నారని, హక్కులను పొందే సందర్భాలలో బాధ్యతలను కూడా గుర్తెరిగి వ్యవహరించాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలేడ్జ్ టెక్నాలజీస్ చాన్సలర్ మరియు పాలక మండలి చైర్మన్ ఆచార్య కె.సి.రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలోనే భారత్ లో యువ జనాభ అధికమని ప్రపంచ దేశాలు భారతదేశాన్ని యువ భారత్ గా భావిస్తాయన్నారు. భారతదేశంలో 2030 నాటికి 140 మిలియన్ల జనాభా చేరుకుంటారని ప్రతీ నలుగురులో ఒక భారతీయుడు పట్టభద్రులుగా ఉంటారని చెప్పారు. ప్రపంచంలో చైనా, బ్రెజిల్, భారత్ దేశాలలో జనాభా అధికంగా ఉన్నప్పట్టికి మిగిలిన రెండు దేశాలలో పోల్చి చూస్తే మన దేశంలో ఆరోగ్య పరిస్థితులు కూడా మెరుగ్గా ఉన్నాయన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విద్యా సంస్కరణలలో భాగంగా ఏర్పాటయిందని చెప్పారు. ప్రతీ జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్న వై.ఎస్.ఆర్ ఆలోచనలలో భాగంగా గోదావరి జిల్లా వాసుల కోసం నన్నయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, రెక్టార్ ఆచార్య పి.సురేష్ వర్మ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపల్స్ డా.కె.శ్రీరమేష్, డా.కె.రమనేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.కె.సుబ్బారావు డీన్స్ వై.శ్రీనివాసరావు, డా.ఎ.మట్టారెడ్డి, కంట్రోల్ ఎగ్జామ్నేషన్స్ ఎస్.లింగారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా.డి.జ్యోతిర్మయి, డా.కళ్యాణి, ఎంపి మార్గాని భరత్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వైసిపి నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మీ, జి.ఎస్.ఎల్ చైర్మన్ గన్ని భాస్కర్ రావు, విశ్రాంత ఉపకులపతులు ఆచార్య పి.జార్జివిక్టర్, ఆచార్య సుంకరి రామకృష్ణారావు, అకడమిక్ సెనేట్ సభ్యులు, గోదావరి సాధన సమితి సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





**ఆత్మ విశ్వాసం కలిగి ఉండండి. గొప్ప విశ్వాసాల నుండే మహత్తర కార్యాలు సాధించబడతాయి.**

## ఫిబ్రవరి

### నన్నయలో స్టడీ రూమ్స్‌ను ప్రారంభించిన వీసీ



**ఫిబ్రవరి 17 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టడీ రూమ్ ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సోమవారం ప్రారంభించారు. నన్నయ విశ్వవిద్యాలయ వీసీగా మొక్కా జగన్నాథరావు బాధ్యతలు స్వీకరించిన తరువాత స్టడీ రూమ్ లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను ఆయన గుర్తించారు. తక్షణమే వీసీ దానిపై దృష్టిసారించి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు వేరువేరుగా రెండు స్టడీ రూమ్ లను ఏర్పాటు చేసారు. సెంట్రల్ లైబ్రరీలో ఒక స్టడీ రూమ్, ఉమెన్స్ హాస్టల్ లో మరో స్టడీ రూమ్ ను ఏర్పాటు చేశారు.

### అంబరాన్నంటిన ఎన్.ఎస్.ఎస్ యూత్ ఫెస్ట్ సంబరాలు

**ఫిబ్రవరి 21 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన యూనివర్సిటీ స్థాయి ఎన్.ఎస్.ఎస్ యూత్ ఫెస్టివల్ సంబరాలు అంబరాన్నంటాయి. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కో.ఆర్డినేటర్ డా.బి.కెజియారాణి ఆధ్వర్యంలో జరిగిన ఎన్.ఎస్.ఎస్ యూత్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని 290 ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు నుండి యూనివర్సిటీ లెవిల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు

## ముఖ్యమంత్రి పర్యటన



**ఫిబ్రవరి 8 :-** రాజమహేంద్రవరంలో తొలి దిశ పోలీస్ స్టేషన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రారంభించారు. అనంతరం విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల కార్యశాలలో దిశ యాప్‌ను ఆవిష్కరించారు. నన్నయ జ్ఞాపికను ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్యమంత్రికి అందజేశారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఎక్కువ మంచి అమ్మాయిలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో దిశ యాప్ ను ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని వీసీ మొక్కా జగన్నాథరావు ఈ సందర్భంగా తెలియజేసారు.

### నన్నయలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఫిబ్రవరి 19 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ మరియు ఇంజనీరింగ్ వర్క్ షాపు భవనాలకు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు శంకుస్థాపన చేసారు. విశ్వవిద్యాలయంలో బుధవారం మేనేజ్మెంట్, ఇంజనీరింగ్ వర్క్ షాపు భవనాల శిలాఫలకాలను వీసీ ఆవిష్కరించి శంకుస్థాపన కార్యక్రమాన్ని సంప్రదాయబద్దంగా నిర్వహించారు.

## సమిష్టి కృషితో గోదావరిని పరిరక్షిద్దాం !

**వాటర్ మెన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్**



**ఫిబ్రవరి 22 :-** జీవనది అయిన గోదావరి నదిని కలుష్యంతో నిండిపోయిందని భవి తరాల జీవనానికి ఇది ఆటంకమని, సమష్టి కృషితో పరిరక్షించాలని వాటర్ మేన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్రసింగ్ అన్నారు. డాక్టర్ రాజేంద్రసింగ్ అధ్వర్యంలో జరుగుతున్న గోదావరి పరిరక్షణ యాత్ర ముగింపు సమావేశాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించారు. ఫిబ్రవరం4వ తేదిన గౌతమ మహాముని జన్మదినాన్ని పురస్కరించుకొని గోదావరి జన్మస్థలమైన మహారాష్ట్ర నాసిక్ లో ప్రారంభమైన ఈ గోదావరి పరిరక్షణ యాత్రను 21వ తేదిన అంతర్వేది వరకూ పర్యటించి ముగించారు. దీని ముగింపు కార్యక్రమాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరమేష్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరయ్యారు. ప్రధాన వక్తగా వాటర్ మెన్ ఆఫ్ ఇండియా, జల్ పురుష్ డాక్టర్ రాజేంద్రసింగ్ ఉపన్యసించారు.

### సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు**

**ఫిబ్రవరి 22 :-** సాంకేతిక విజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకొని మంచి మార్గంలో దానికి ఉపయోగించి అభివృద్ధి సాధించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో "డేటా ఎనాలసిస్ అండ్ ఎనలైటిక్స్" అనే అంశంపై శనివారం ఒక రోజు వర్క్ షాపును నిర్వహించారు.

### క్లబ్ కార్నివాల్ ప్రారంభం

**ఫిబ్రవరి 26 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని కన్వెన్షన్ సెంటర్ లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో "క్లబ్ కార్నివాల్"ను బుధవారం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రారంభించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్ కన్వీనర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరయ్యారు. కన్వీనర్ డా.వి.పెర్సిస్ మాట్లాడుతూ వీసీ ప్రోత్సాహంతో "క్లబ్ కార్నివాల్" ప్రోగ్రామ్ ను నిర్వహించామని అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలోని నాలుగు విభాగాలకు నాలుగు క్లబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

### 85 మంది నన్నయ విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎంపిక

**ఫిబ్రవరి 26 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీచైతన్య విద్యా సంస్థల ఉపాధ్యాయుల నియామకంలో 85 మంది విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎంపిక య్యారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోను శ్రీచైతన్య విద్యాసంస్థలలో ఉపాధ్యాయులగా పని చేసేందుకు ఎంపిక ప్రక్రియను విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీషు, ఫిజిక్స్, మ్యాథ్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సోషల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులకు చెందిన 222 మంది పీజీ, బీఈడీ విద్యార్థులు హాజరైయ్యారు. వీరికి వ్రాత పరీక్ష, డెమో వ్యక్తిగత ఇంటర్వ్యూలను నిర్వహిం చారు. ఈ మూడు ప్రక్రియలలో ఉత్తీర్ణులైన 85 మంది విద్యార్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్ లు అందించడం జరిగింది.



## 'నన్నయ'ను సందర్శించిన ఆంధ్రావర్సిటీ విద్యార్థులు

**ఫిబ్రవరి 26 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయ జియాలజీ విభాగ అధ్యాపకలు, పరిశోధన విద్యార్థులు బుధవారం సందర్శించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం జియాలజీ విభాగంలో తమకు గురువుగా విశిష్ట సేవ లందించిన ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియ జేసారు. ఆచార్య మొక్కా జగన్నాథరావు పర్యవేక్షణలో పిహెచ్.డి లు పూర్తి చేసుకొన్న నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఎనిమిది మంది పరిశోధక విద్యార్థులు ఆయనను కలిసారు.

### యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన వీసీ

**ఫిబ్రవరి 27 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథ రావు యాంటీ ర్యాగింగ్ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. వీసీ సూచన మేరకు డీన్ స్టూడెంట్ అఫైర్స్, ఉమెన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన ఈ పోస్టర్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ర్యాగింగ్, హరా స్మెంట్, డ్రగ్ అబ్యూస్, అల్కహాలు వంటి అసాంఘిక చర్యలను ఉపేక్షించేది లేద న్నారు. క్యాంపస్ లో ఉన్న అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలని తెలిపారు.

## నన్నయలో ఘనంగా నేషనల్ సైన్స్ డే

**ఫిబ్రవరి 28:-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఇన్.చార్జ్ ప్రిన్సిపాల్ డా.వై.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు సివిరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.



**దృఢ సంకల్పం, పవిత్ర ఆశయం తప్పక సత్ఫలితాలను ఇస్తాయి.**

## మార్చి



## జానపద విజ్ఞానం గత జీవన విధాన డేటాబేస్

**వీసీ ఆచార్య మొక్కా జగన్నాధరావు**

**మార్చి 3 :-** సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని గత జీవన విధానానికి స్మృతిగా ఉన్న జానపద విజ్ఞానాన్ని డేటాబేస్ గా చేసి భావి తరాలకు అందిం చాలని, ప్రపంచీకరణను కూడా జానపద విజ్ఞాన ప్రగతిగా ఉపయోగించుకోవాలని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథ రావు అన్నారు. విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ జానపద విజ్ఞాన సదస్సు మంగళ వారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాధరావు హాజరయ్యారు.

## శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మహిళలు అభివృద్ధి సాధించాలి

**వీసీ ఆచార్య మొక్కా జగన్నాధరావు**




**మార్చి 5 :** శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళలు అభివృద్ధిని సాధించాలని అప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాధరావు అన్నారు. విశ్వవిద్యాల యంలో షీరోస్ (SHEROs) అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై ఔట్.రీచ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు శక్తి నేషనల్ మూమెంట్ ఫర్ ఉమెన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాధరావు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.




## మహిళా భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధన్యత

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ**



**మార్చి 6 :-** మహిళా భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యాన్ని ఇస్తుందని, ఏ దేశంలో లేని విధంగా మహిళలకు దిశ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిందని మహిళ కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. శుక్రవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల నుండి వై జంక్షన్ వరకూ వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వ హించారు. మహిళా కమీషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ, ఎంపీ మార్గాని భరత్, రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు దీనికి హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంత ర్జాతీయ మహిళా దినోత్సవం ముఖ్య అతి థిగా ఆంధ్రప్రదేశ్ రాష్ర మహిళా కమీషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ హాజరై జ్యోతిప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## జానపద సాహిత్యం దిగజారిపోకూడదు

**ప్రజాగాయకుడు వంగపండు ప్రసాదరావు**





**మార్చి 2 :-** ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి జానపద సాహిత్యం దిగజారిపోతుందని, సాహిత్యం ప్రజలను నిత్యచైతన్యులను చేయాలని ప్రజాగాయకుడు వంగపండు ప్రసాదరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జానపదవిజ్ఞాన జాతీయ సదస్సును సోమవారం ప్రారంభించారు. "జానపద విజ్ఞానం - ప్రపంచీకరణ ప్రభావం" అనే అంశంపై దక్షణ భారతీయ జానపద విజ్ఞాన పరిషత్-కేరళ, తెలుగు జానపద విజ్ఞాన పరిషత్-ఆంధ్రప్రదేశ్ సంయుక్త సహకారంతో నిర్వహించారు.

## కోవిడ్-19తో అప్రమత్తంగా ఉండండి : వీసీ

**మార్చి 13 :** ప్రపంచ దేశాలను వణికిస్తున్న కోవిడ్-19తో అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వ విద్యాలయంలో "నోవెల్ కరోనా వైరెస్ (కోవిడ్-19)" పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు అధ్యక్షత వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాధరావు, విశిష్ట అతిథులు జిల్లా వైద్య, ఆరోగ్య సమన్వయకర్త డాక్టర్ రమేష్ కిషోర్, జిల్లా హాస్పటల్ పిల్లల వైద్యులు రామాంజనేయులు, మత్తువైద్యులు శ్రీనివాసశర్మ హాజరయ్యారు.




## నన్నయ సెట్ 2020 నోటిఫికేషన్ విడుదల

**ఉభయ గోదావరి జిల్లాల్లో పీజీ కోర్సుకు నన్నయ సెట్ తప్పనిసరి**

**వీసీ ఆచార్య మొక్కా జగన్నాధరావు**

**మార్చి 11:-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (నన్నయ సెట్-2020)కి నోటిఫికేషన్ను విడుదల చేసారు. విశ్వవిద్యాలయ రాజమహేంద్రవరం క్యాంపస్‌తోపాటు, ఉభయగోదావరి జిల్లాలలోని అనుబంధ కళాశాలలలోను మరియు కాకినాడ, తాడేపల్లిగూడెంలలో గల క్యాంపస్‌లలోను పోస్టు గ్రాడ్యుయేషన్ చేయాలనుకునే విద్యార్థులకు నన్నయసెట్-2020 ప్రణాళికను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాధరావు విడుదల చేశారు.

### కోవిడ్-19 సెలవులు

**మార్చి 14 :** కరోనా దృష్ట్యా ప్రభుత్వ సూచనలు పాటించి విశ్వవిద్యాలయం మరియు కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాలకు ఉభయగోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల విద్యార్థులందరికీ సెలవులు ప్రకటించారు. హాస్టల్ ను వదిలి ఇంటికి వెల్లమని ఆదేశాలు ఇచ్చారు.

### నన్నయ ఈసీ నియామకం

**మార్చి 24 -** నన్నయ విశ్వవిద్యాలయంలో ఎక్సిక్యూటీవ్ కౌన్సిల్ గురించి విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన వివిధ కేటగిరీల నుండి 9 మందిని ఈసీ మెంబర్లను ప్రభుత్వం నియమించింది.

### ఒక రోజు వేతనం విరాళం

**మార్చి 26 :-** ముఖ్యమంత్రి సహాయనిధికి నన్నయ విశ్వవిద్యాలయం సిబ్బంది ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు తెలియజేసారు.

### లాక్ డౌన్ ను సద్వినియోగం చేసుకోండి

**మార్చి 28 :-** లాక్ డౌన్ సమయాన్ని అధ్యాపకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యా మరియు పరిశోధన ప్రగతికి దీనిని అనుకూలంగా మార్చుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాధరావు తెలియజేసారు. ఆన్ లైన్ వీడియోల ద్వారా ఎప్పటికప్పుడు సందేశాలను అందిచారు.

## ఏప్రిల్

### ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు

**ఏప్రియల్ 6 :-** కోవిడ్ బాదితులకు సహకారాన్ని అందించేందుకు అనుబంధ కళాశాలలు దాతృత్వంతో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు ఇవ్వాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేసారు. దీనికి సంబంధించి యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ నుండి ఉభయ గోదావరి జిల్లాల్లోని నన్నయ అనుబంధ కళాశాలలకు సర్క్యులర్ ను జారీ చేసారు. కోవిడ్ కట్టడి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అండగా నిలబడాలని వీసీ సూచించారు.

### సైకలాజికల్ కౌన్సిలింగ్

**సేవలను ప్రారంభించిన వీసీ**



**ఏప్రియల్ 7 :-** లాక్ డౌన్ లో మానసిక ఒత్తిళ్ళును దూరం చేయడానికి యూని వర్సిటీ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆన్ లైన్ సైకలాజికల్ కౌన్సిలింగ్ సేవలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రారం భించారు. యూజీసీ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచన మేరకు సామాజిక బాధ్యతగా ఆన్ లైన్ సేవలను అందిస్తున్నా మని వీసీ తెలిపారు. డిపార్టమెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో 30 మంది సభ్యులు 24 గంటల సైకాలజీ సేవలను అందిస్తారని వీసీ అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### శ్రీరామమూర్తి మృతికి సంతాపం

**ఏప్రియల్ 30 :-** విశ్వవిద్యాలయం కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ విభాగంలో బోధనేతర సేవలను అందిస్తున్న డా.ఎస్.శ్రీరామమూర్తి గుండెపోటుతో మృతి చెందారు. శ్రీరామమూర్తి మృతిపై వీసీ, రిజిస్ట్రార్, అధికారులు, సిబ్బంది వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాడ సంతాపం తెలియజేసారు.

**అపార విశ్వాసం, అనంత శక్తి - ఇవే విజయసాధనకు మార్గాలు**

## అంబేద్కర్ 129వ జయంతి వేడుకలు




**ఏప్రియల్ 14 :-** డా.బి.ఆర్ అంబేద్కర్ 129వ జయంతి కార్యక్రమంలో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాధరావు అందించిన వీడియో సందేశాన్ని నన్నయ న్యూస్ ద్వారా ప్రచారం చేయడం జరిగింది.

## ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ



**ఏప్రియల్ 17 :-** కోవిడ్ నేపధ్యంలో నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం రాజమహేంద్రవరంలోని పేదప్రజలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు ఈ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పేదలకు నిత్యవసర వస్తువులను అందజేసారు.

## ఆన్‌లైన్‌లో నన్నయ ఫౌండేషన్ డే వేడుకలు



**ఏప్రియల్ 22 :-** కోవిడ్ వైరస్ కారణంగా నన్నయ పౌండేషన్ డే ఉత్సవాన్ని ఆన్ లైన్ లో నిర్వహిస్తూ విశ్వవిద్యాలయ సాధనకు కృషి చేసిన వ్యక్తులను, గోదావరి విశ్వవిద్యాలయ సాధన సమితి సేవలను ఉపకులపతి ప్రస్తావిస్తూ వారి కృషికి కృతజ్ఞతలు అందించారు. భూగర్భ శాస్త్ర ఆచార్యులైన తనకు ఎర్త్ డే మరియు యూనివర్సిటీ ఫౌండేషన్ డే ఒకే రోజు కావడం ఎంతో ఆనందంగా ఉందని వీసీ మొక్కా జగన్నాథరావు అన్నారు.

## ఆందోళన వద్దు : వీసీ జగన్నాథరావు

**ఏప్రియల్ 30 :-** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచన మేరకు, పరీక్షలు, ప్రవేశాలు జరుగుతాయని దాని గురించి విద్యార్థులు తల్లిదండ్రులు ఏ విధమైన ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రభుత్వ సూచనలను యూనివర్సిటీ వెబ్ సైట్ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. "నన్నయ న్యూస్ టీవీ" యూట్యూబ్ చానల్ ద్వారా వీసీ మొక్కా జగన్నాథరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

## ఆన్ లైన్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలి




**ఏప్రియల్ 24 :-** విద్యార్థులు ఆన్ లైన్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని వీసీ తెలియజేసారు. ఆన్ లైన్ బిటెక్, ఎంసిఎ విద్యార్థులకు ఇంకా పాఠ్యాంశాలు పూర్తి కాలేదని వారికి ప్రత్యేకంగా ఆన్ లైన్ క్లాసులను అందిస్తున్నామని వాటిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని వీసీ తెలియజేసారు. అలాగే ఉభయగోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకొనే విధంగా పుస్తక పఠనం చేయాలని సూచించారు.

# మే

## వలస కూలీలకు భోజన ఏర్పాట్లు



**మే 5 :-** కోవిడ్ నేపధ్యంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం క్వారెంటైన్ సెంటర్ లో ఉన్న వలస కార్మికులకు రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు భోజన వసతులను ఏర్పాటు చేసారు.

## 'క్వారంటైన్ డైరీ'



**మే 10 :-** లాక్ డౌన్ సమయంలో విద్యార్థుల సృజనాత్మకతను పెంచేందుకు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు "క్వారంటైన్ డైరీ" పేరుతో ఆన్ పోటీలను ప్రారంభించారు. విజేతలకు నగదు బహుమతులను ప్రకటించారు. క్వారంటైన్ డైరీ పోటీల నిబంధనలను ప్రినిపాల్ డా.వి.పెర్సిస్ ఆన్ లైన్ వీడియో ద్వారా తెలిపారు.

## పోర్టర్ సోసైటీ భోజన ఏర్పాట్లు

**మే 13 :-** వలస కార్మికులకు విశ్వవిద్యాలయం మరియు పోర్టర్ సోసైటీ సంయుక్త ఆధ్వర్యంలో భోజన పంపిణీ సేవా కార్యక్రమాలను చేపట్టారు.

## కోవిడ్ కట్టడికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**మే 26 :-** కోవిడ్ కట్టడికి విశ్వవిద్యాలయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు. విశ్వవిద్యాలయ ప్రాంగణమంతా హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. ధర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం, సేనిటేజర్లు, మాస్కులు అందించడం జరిగింది.

## పేటెంట్ హక్కులలో ఇండియా ముందుండాలి

**మే 26 :-** పేటెంట్ హక్కులను పొందడంలో భారతదేశం పదవ స్థానంలో ఉందని మేధో సంపత్తి హక్కులను పరిరక్షించుకోవల్సిన బాధ్యత భారతీయులపై ఉందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగం మరియు అవర్ స్టెఫింగ్ సోల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఒక రోజు ఆన్ లైన్ జాతీయ సదస్సును నిర్వహించారు. ఇంటలెక్ట్వల్ ప్రోపర్టీ రైట్స్ - కరెంట్ ఇషఽ్యస్ అండ్ చాలెంజస్" అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు హాజరయ్యారు. దేశం నలుమూల నుండి 270 మంది విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు. దీనికి కన్వినార్ డా.బి.జగన్మోహనరెడ్డి, కో.కన్వినర్ డా.కె.దీప్తి వ్యవహరించారు.

## 'మన పాలన - మీ సూచన'లో వీసీ




**మే 27 :-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏడాది పాలన గడిచిన సందర్భంగా "మన పాలన– మీ సూచన" కార్యక్రమాన్ని చేపట్టింది. ఉభయగోదావరి జిల్లాల ఉన్నత విద్య నుండి వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు దీనిలో ప్రెజెంటేషన్ ఇచ్చారు. విశ్వవిద్యాలయం ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి పనులు, విజయాలను ప్రస్తావించారు.

## కష్టకాలంలో సాహిత్యం తోడు అవసరం

**మే 28 :-** కోవిడ్ వంటి కష్టకాలంలో సాహిత్యం తోడు ఎంతో అవసరమని ప్రజలను సామాజికంగా చైతన్యం చేయడానికి అది ఎంతో ఉపయోగపడు తుందని వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాల యం తెలుగు శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ తెలుగు సదస్సును ఆన్లైన్ లో నిర్వహించారు. ఈ సరస్సుకు డా. తరపట్ల సత్యనారాయణ కన్వీనర్ గా వ్యవహరించగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్యఅతిథిగా హాజరై ఉపన్యసించారు.

## ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీపై హర్షం

**మే 28 :-** విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి హెల్త్ కార్డులు జారి చేస్తూ వీసీ, రిజిస్ట్రార్ మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తంచేసారు.

## అంతర్జాల విజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తాం

**మే 28 :-** అంతర్జాల విజ్ఞానాన్ని విద్యార్థులకు, పరిశోధకులకు, అధ్యాపకులకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకువస్తామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ ఆంధ్ర విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఆన్ లైన్ వెబినార్ ను నిర్వహించారు. "ఓపెన్ యాక్సిస్ రిసోర్సెస్, టూల్స్ అండ్ టెక్నిక్స్ ఫర్ రిసెర్చర్స్" (OPEN ACCESS RESOURCES, TOOLS AND TECHNIQUES FOR RESEARCHERS) అనే అంశంపై జరిగిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా వీసీ మొక్కా జగన్నాధరావు ఉపన్యసించారు.

# జూన్

## నన్నయ వెబినార్లును సద్వినియోగం చేసుకోండి



**జూన్ 4 :-** నన్నయ వెబినార్లును సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేసారు. అన్ని విభాగాల వారు ఈ వెబినార్లును నిర్వహిం చాలని విజ్ఞానాన్ని వికసింపచేయాలని సూచించారు. ఈ వెబినార్ల ద్వారా అధ్యాప కులకు, పరిశోధకులకు, విద్యార్థులకు నూతన విషయాలు తెలుస్తాయని పరిశోధనలకు అవి దోహదపడతాయని వీసీ పేర్కొన్నారు.

## నన్నయలో ప్రపంచ పర్యావరణ దినోత్సవరం




**జూన్ 5 :-** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాంక్రిట్ జంగిల్లో, కాలుష్యం కోరల్లో చిక్కుకున్న నేటి ప్రజలు ప్రకృతితో గడిపేందుకు సమయాన్ని కేటాయించుకోవాలని దాని వలనే మానవ మనుగడ సజీవంగా సాగుతుందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. "నన్నయ న్యూస్ టీవీ" ద్వారా వీసీ తన సందేశాన్ని అందజేసారు.

## 'క్వారంటైన్ డైరీ' ఫలితాలు ప్రకటన

**జూన్ 7 :-** ఉభయగోదావరి జిల్లాల విద్యార్థుల సృజనాత్మకతను పెంచేందుకు లాక్ డౌన్ లో నిర్వహించిన "క్వారంటైన్ డైరీ" అన్ లైన్ పోటీల ఫలితాలను వీసీ విడుదల చేసారు. నాలుగు కేటగిరిలలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి 3వేలు ద్వితీయ బహుమతి 2 వేలు రూపాయలు అందించారు.

## నాక్ గుర్తింపుపై అవగాహన సదస్సు



**జూన్ 8 :-** విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపును సాధించడానికి వీసీ అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించారు. విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు సాధించడం ద్వారా కలిగే ప్రయోజనాలను వీసీ తెలియజేసారు. నాక్ సాధనకు అవసరమైన సూచనలను అందించారు.

## నన్నయ సిబ్బందికి నిత్యావసర వస్తువుల పంపిణీ



**జూన్ 11 :** విశ్వవిద్యాలయంలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో 150 మంది నాలుగో తరగతి సిబ్బందికి ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారు.

## బీఈడీ మూల్యాంకనాన్ని పరిశీలించిన వీసీ

**జూన్ 15 :-** విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని మూల్యాంకనాన్ని సమర్ధవంతంగా చేయాలని వీసీ జగన్నాథరావు సూచించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లోని బీఈడీ, బీపిఈడీ మూల్యాంకనాన్ని వీసీ పరిశీలించారు.

## ప్రాంతీయతే మన భవిష్యత్



**జూన్ 18 :-** గ్లోబలైజేషన్ కంటే లోకలైజేషన్ కు ప్రాధన్యత ఇవ్వాలని, ప్రాంతీయతే మానవజాతి భవిష్యత్తుకు మనుగడ అని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన "లోకల్ ఇస్ అవర్ ఫ్యూచర్" అనే పుస్తకాన్ని విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగాచార్యులు ఆచార్య కొట్టి శ్రీరమేష్, డా.డి.జ్యోతిర్మయి తెలుగులోనికి అనువాదం చేసారు. ఈ అనువాద ప్రతిని విశ్వవిద్యాలయంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు విడుదల చేసారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 40 భాషలలో తర్జుమా అయిన ఈ పుస్తకాన్ని తెలుగులో అనువదించినందుకు వీసీ అభినందించారు.

**అసత్యమైన దానికి దూరంగా ఉండి..**
**సత్యాన్నే అంటిపెట్టుకొని ఉంటే విజయం సాధించగలం.**

## కోవిడ్19పై సమగ్ర అధ్యాయణం జరగాలి

**జూన్ 19 :-** ప్రపంచ దేశాలను వణికిస్తున్న కోవిడ్ 19 పై సమగ్రమైన అధ్యయనం జరగాలని వాస్తవాలను వెలుగులోనికి తీసుకురావాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. "కోవిడ్ 19 కాంటెంప్లేషన్స్ ఆన్ ఇట్స్ పాథోఫీషియోలోజి అండ్ పోసిబుల్ ఎండింగ్" అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు డా.కె.దీప్తి కన్వీనర్ గా వ్యవహరించారు.

## యూనివర్సిటీ పాలక మండలి సమావేశం



**జూన్ 26 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సాంకేతిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఈ-ఆఫీసు, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఆటోమేషన్ కు ఈసీ ఆమోదం లభించిందని వీసీ తెలియజేసారు. యూనివర్సిటీ పాలక మండలి సమావేశాన్ని ఆన్ లైన్ ద్వారా నిర్వహించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు దీనిలో తీసుకున్నారు.

## కోవిడ్‌లో మీడియా సేవలకు ప్రశంసలు



**జూన్ 27 :-** కోవిడ్ 19లో మీడియా సామాజిక బాధ్యతగా అందించిన సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. "కోవిడ్ 19 మీడియా సేవలు" అనే అంశంపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. ఈ వెబినార్ కు కన్వీనర్ గా పి.ఆర్.వో పువ్వల ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎల్.శ్రీనివాసరావు, చింతాడ కృష్ణారావు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, కీలక ఉపన్యాసకులుగా ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రధాన వక్తగా ఆంధ్ర విశ్వవిద్యాలయ జర్నలజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగ ఆచార్యులు పి. బాబివర్ధన్ లు హాజరయ్యారు.

# జులై

## అల్లూరి దేశభక్తి అందరికీ ఆదర్శం



**జూలై 4 :-** మన్యం వీరుడు అల్లూరి సీతరామరాజు దేశభక్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని దేశం కోసం ప్రతి రోజు ఒక మంచి పనిని చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను భౌతికదూరం పాటించి నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి వీసీ జగన్నాథరావు పూలమాల వేసి నివాళు లర్పించారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఆన్ లైన్ పోటీలు



**జూలై 6 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయాలనే ఆలోచనతో ఆదికవి నన్నయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఆన్ లైన్ పోటీలను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో సోమవారం రాష్ట్రస్థాయి ఆన్ లైన్ పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ లాక్ డౌన్ లో ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థుల సాంకేతికపరమైన నూతన ఆవిష్కరణలను వెలికితీయాలనే ఉద్దేశంతో "అన్ లాక్ ది లాక్" అనే శీర్షికతో రాష్ట్రస్థాయి ఆన్ లైన్ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు.

## ఇమేజ్ ప్రోసెసింగ్‌లో పరిశోధనలకు ఎక్కువ అవకాశాలు


**జూలై 7 :-** ఇమేజ్ ప్రోసెసింగ్ విధానంలో పరిశోధనలకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని వాటిని బావి పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం డిపార్టమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో "ఇమేజ్ ప్రోసెసింగ్ బేసిడ్ మెథడ్ ఫర్ డయోగ్నిసిస్ ఆఫ్ కోవిడ్ 19" అనే అంశంపై నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. సి.ఎస్.ఈ అధ్యాపకురాలు ఎ.ఎం.శిరీష కన్వీనర్ గా వ్యవహరించిన ఈ వెబినార్ కు వీసీ జగన్నాథరావు ముఖ్యఅతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు.

## విద్యాదాత వైఎస్ఆర్‌కు విశ్వవిద్యాలయ ఘననివాళి



**జూలై 8 :-** ఉభయగోదావరి జిల్లాల విద్యా ప్రగతికి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించిన మహనీయుడు విద్యాదాత దివంగతనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బుధవారం డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి 71వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పాదయాత్రద్వారా ప్రత్యేక్షంగా చూసి వాటికి పరిష్కరాలు చూపిన ప్రజానాయకుడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని అన్నారు.

## నాణ్యమైన విద్యతో విజ్ఞానవంతమైన ఏపీ



**జూలై 8 :-** నాణ్యమైన విద్యతో విజ్ఞానవంతమైన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని, వై.ఎస్ రాజశేఖరరెడ్డి ఆరంభించిన విద్యా అభివృద్ధిని వై.ఎస్.జగన్ మరింత అభివృద్ధి దిశగా కొనసాగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం వై.ఎస్.ఆర్ 71వ జయంతిని పురస్కరించుకొని నేషనల్ వెబినార్ నిర్వహించారు. "ఇంపాక్ట్ ఆఫ్ గవర్నమెంట్'స్ ఇన్నోవేషన్ అండ్ పాత్ బ్రేకింగ్ పాలసీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై జరిగిన జాతీయ వెబినార్ కు భారతదేశంలో నుండి 1774 మంది అభ్యర్థులు రిజిస్టేషన్ చేయించుకొని దీనిలో పాల్గొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ డా.ఎం.కమలకుమారి కన్వీనర్ గా, యూనివర్సిటీ పీఆర్వో పి.ఆనంద్ కో. కన్వీనర్ గా వ్యవహరించిన ఈ వెబినార్ కు ముఖ్య అతిథిగా యాప్సీ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి హాజరై ప్రసంగించారు.

## నన్నయలో 39 ఇంకుడు గుంతలు

**జూలై 15 :-** ప్రాణాదారమైన నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వర్షపు నీటిని ఒడిసి పట్టే విధంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 39 ఇంకుడు గుంతలను నిర్మించామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన ఇంకుడు గుంతలను వీసీ పరిశీలించి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భూగర్భజలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు

## ఆకుపచ్చని లోకంగా "నన్నయ"ను తీర్చిదిద్దుతాం



**జూలై 9 :-** ఆకుపచ్చని లోకంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ క్యాంపస్ ను తీర్చిదిద్దుతామని విద్యార్థులకు చక్కని వాతావరణాన్ని నెలకొల్పుతామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం గ్రీనరీ సలహా సమితి సమావేశాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయ ముఖద్వారం వద్ద వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మొక్కలను నాటారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో జరిగిన గ్రీనరీ సలహా సమితి సమావేశంలో విశ్వవిద్యాలయ ఆచార్యులు, అటవీ శాఖ అధికారులు, కడియం నర్సరీల ప్రతినిధులు విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దడానికి కావల్సిన సూచనలను అందించారు.

## అత్యుత్తమమైంది భారతీయ వైద్యం

**జూలై 9 :-** ప్రాచీన భారతీయ వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఉందని పరిశోధకులు వాటిపై దృష్టి సారించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. "థెరపీటీక్ అప్లికేషన్స్ అఫ్ ఆయుర్వేద నాచురోపతి అండ్ హెూమియోపతి ఇన్ కోవిడ్ -19" అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఉపన్యాసాన్ని అందించారు.

## సాహిత్యం మానవతావాదాన్ని మేల్కొల్పుతుంది

**జూలై 15 :-** సాహిత్యం మానవతావాదాన్ని మేల్కొల్పి విశ్వజనీనమైన ఆలోచనలను కలిగిస్తుందని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథ రావు అన్నారు. మద్రాసు క్రైస్తవ కళాశాల లోని తెలుగు శాఖ 134వ వార్షికోత్సవం సదర్భంగా "తెలుగు సాహిత్యం - మానవ తావాదం" అనే అంశంపై అంతర్జాతీయ అంతర్జాల సదస్సును నిర్వహించారు. ఈ ఆన్ లైన్ సదస్సులో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా కీలక ఉపన్యాసాన్ని అందించారు.

## ప్రగతి పథంలో భారత్ ఫార్మసీ

**జూలై 16 :-** భారతదేశంలో ఫార్మసీ రంగం ప్రగతి పథంలో పయనిస్తుందని ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్టేషన్(ఎఫ్.డి.ఎ, యూ.ఎస్.ఎ) లైసెన్సు పొందిన ఫార్మసీ కంపేనీలు భారత్ లో అత్యధికంగా ఉన్నాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్, తాడేపల్లిగూడెం వారు గురువారం "ఫార్మాస్యూటికల్ సినారియో ఇన్ కోవిడ్ 19" అనే అంశంపై జాతీయ వెబినార్ ను నిర్వహించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు అధ్యక్షతన జరిగే ఈ వెబినార్ కు ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు

## పర్యావరణ హితంగా జీవించాలి

**జూలై 20 :-** 450 కోట్ల సంవత్సరాల క్రితం నుండి ఉన్న భూమిపై మానవుడు చివరివాడని, మానవుడు పర్యావరణ హితంగా జీవించకపోతే ముప్పుతప్పదని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. డిపార్టమెంట్ ఆఫ్ ఇంగ్లీషు ఆధ్వర్యంలో "ఎన్విరామన్మెంట్ హ్యూమనిటీస్" అనే అంశంపై ఇంటర్నెషనల్ వర్చువల్ కోలోక్వియం(సదస్సు)ను సోమవారం నిర్వహించారు. సదస్సు కన్వీనర్లుగా విభాగాధ్యాపకులు, ఈసీ మెంబర్ ఆచార్య కొట్టి శ్రీమేష్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా.డి.జ్యోతిర్మయి వ్యవహరించారు. ఈ అంతర్జాతీయ సదస్సులో "కోవిడ్ 19 మరియు పర్యావరణపై భూవిజ్ఞాన శాస్త్రజ్ఞుని పరిశీలన" అనే అంశంపై వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఉపన్యసించారు

## ఆకుపచ్చని 'ఆదికవి' మన లక్ష్యం



మొక్కలను నాటుతున్న వీసీ జగన్నాథరావు

**జూలై 22 :-** అందమైన, ఆహ్లాదకరమైన ఆకుపచ్చని తోరణంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దడమే మన లక్ష్యం కావాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. అటవిశాఖ సహకారంతో విశ్వవిద్యాలయంలో బుధవారం "జగనన్న పచ్చతోరణం" కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ జాతులకు చెందిన సుమారు 200 మొక్కలను విశ్వవిద్యాలయ ప్రాగణంలో ఏర్పాటు చేసారు. దీనిలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, విశ్వవిద్యాలయ అధికారాలు, అటవి శాఖ అధికారులు పాల్గొని భౌతికదూరం పాటించి మొక్కలను నాటారు.

## మానసిక ఆనందంతోనే మంచి జీవనశైలి సాధ్యం



**జూలై 22 :-** డబ్బు, గొప్పపేరు, అధికారం కంటే ఆనందం ఎంతో గొప్పదని, మానసిక ఆనందంతోనే మంచి జీవనశైలి సాధ్యమవుతుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడ ఆధ్వర్యంలో "మంచి జీవనశైలికి దశలు" అనే అంశంపై వెబినార్ ను నిర్వహించారు. ప్రత్యేకాధికారి ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ పర్యవేక్షణలో కన్వీనర్ వై.మనోజ్ దేవ వెబినార్ ను నిర్వహించారు.

**మంచి విషయాలు మనల్ని బలోపేతులుగా చేస్తాయి. ఇదే వాటికి ప్రమాణం.**

## జల జీవావరణవ్యవస్థను పరిరక్షించుకోవాలి

**జూలై 24 :-** అభివృద్ధి పేరుతో మానవుడు జల జీవావరణవ్యవస్థకు హాని చేస్తున్నాడని తద్వారా ప్రకృతి నుండి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాడని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం "న్యూ హొరిజోన్స్ ఆఫ్ ఆక్వాటిక్ ఇకోసిస్టమ్స్ టువార్డ్స్ సస్టేనబుల్ డెవలప్మెంట్" అనే అంశంపై జువాలజీ మరియు ఆక్వాకల్చర్ విభాగాలు నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. దీనికి కన్వీనర్ గా సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, కో.కన్వీనర్లుగా డా.కె.సతీష్ కుమార్, డా.డి.శ్రీధర్ వ్యవహరించారు. ఈ వెబినార్ లో ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు.

## దివ్యాంగులకు విద్యను అందించడం విజయం సాధించాలి

**జూలై 29 :-** సేవా దృక్పథం ఉన్న ఉపాధ్యాయులు దివ్యాంగులకు విద్యను అందించడంలో విజయం సాధించి వారిని ఉన్నత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలోని బుధవారం డిపార్మెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో "ఛాలెంజస్ ఎడ్యుకేషన్ ఇన్ ఎడ్యుకేటింగ్ చిల్డ్రన్ విత్ ఛాలెంజస్" అనే అంశంపై ఇంటర్నెషనల్ వెబినార్ ను నిర్వహించారు. దీనికి కన్వీనర్ గా డా.సి.వి.ఎస్.మణిరమణ వ్యవహరించగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు.

## ఆన్ లైన్ విద్యా బోధనలో పట్టుసాధించాలి

**జూలై 30 :-** ఆన్ లైన్ విద్యపై దృష్టి సారించేందుకు కోవిడ్19 అవకాశాన్ని కల్పించిందని అధ్యాపకులందరూ ఆన్ లైన్ విద్యా బోధనలో పట్టిసాదించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెట్ ఆధ్వర్యంలో "ఆన్ లైన్ టీచింగ్ లెర్నింగ్ మెథడ్స్" అనే అంశంపై గురువారం నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ మరియు ఈసీ మెంబర్ డా.బి.జగన్మోహనరెడ్డి కన్వీనర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు.

## జియోసైన్సెస్‌లో మరింత పురోగతి సాధించాలి

**జూలై 31 :-** మారుతున్న కాలానికి అనుగుణంగా భూవిజ్ఞానశాస్త్రంలో నూతన ఆవిష్కరణలు రావాలని మరింత పురోగతిని సాధించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ జియోసైన్సెస్ ఆధ్వర్యంలో "రిసెంట్ అడ్వాన్సెస్ ఇన్ జియోసైన్సెస్" అనే అంశంపై నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. జియాలజీలో అపారఅనుభవం కలిగి ఉత్తమ గురువుగా, నిత్యపరిశోధకుడుగా, శాస్త్రవేత్తగా గుర్తింపుపొందిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఈ నేషనల్ వెబినార్ కు విశిష్ట అతిథిగా హాజరై ఉపన్యసించారు.

# ఆగస్టు

## నూతన జాతీయ విద్యా విధానంతో ఎన్నో ప్రయోజనాలు

**ఆగస్టు 4 :-** 21వ శతాబ్ది విద్యా వ్యవస్థను మార్చడానికి నూతన జాతీయ విద్యా విధానం మొదటి అడుగు అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం జాతీయ విద్యా విధానం 2020పై విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై నూతన విద్యా విధానంపై మాట్లాడారు. జాతీయ విద్యా విధానం 2020తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలోని సమస్యలపై దృష్టి కేంద్రికరించి కొత్త శకానికి పూనాది వేస్తుందని తెలిపారు.

## వంగపండు మృతికి నన్నయ సంతాపం

**ఆగస్టు 4 :-** ప్రముఖ వాగ్గేయకారుడు వంగపండు ప్రసాదరావు మృతికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సంతాపం తెలిపారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం వంగపండు మృతిపై సంతాపం తెలుపుతూ వీసీ మాట్లాడారు. తన సాహిత్యంతో ప్రజలను చైతన్యవంతులను చేసిన వంగపండు ప్రసాదరావు మృతి జానపద సాహిత్యానికి తీరని లోటని అన్నారు.

## కామర్స్ అండ్ మేనేజ్మెంట్ లో మెండైన అవకాశాలు

**ఆగస్టు 5 :-** నిత్యప్రవాహంగా అప్ డేట్ అవుతూ ఉండే కామర్స్ అండ్ మేనేజ్మెంట్ లో పట్టు సాధిస్తే మెండైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ మరియు ది ఇన్సిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటర్రీ ఆఫ్ ఇండియా (ఐ.సి.ఎస్.ఐ) సధరన్ ఇండియా రిజినల్ సెంటర్ విశాఖపట్నం చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. "ఎమర్జింగ్ కాన్సప్ట్సఇన్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్" అనే అంశంపై జరిగిన ఈ సదస్సుకు కోఆర్డినేటర్లుగా ఆచార్య ఎస్.టేకి, ICSI-SIRO రిజినల్ డైరెక్టర్ డి.వి.ఎన్.ఎస్.శర్మ వ్యవహరించారు.

## జె-గేట్ సేవలను ప్రారంభించిన వీసీ జగన్నాథరావు



**ఆగస్టు 6 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి నాణ్యమైన పరిశోధనలు ప్రపంచానికి అందించాలనే ఆలోచనతో జె-గేట్ ఎల్క్ట్రానిక్ రిసోర్సెస్ ను కొనుగోలు చేసామని దీనిని సద్వినియోగం చేసుకోని ఉత్తమ పరిశోధకులుగా ఎదగాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం జె-గేట్ సేవలను ఆయన ప్రారంభించారు.

## ఈ-కంటెంట్ పాఠ్యాంశాలపై దృష్టిసారించండి

**ఆగస్టు 5 :-** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న అన్ని డిగ్రీ మరియు పీజీ కళాశాలల అధ్యాపకులు ఈ-కంటెంట్ పాఠ్యాంశాలపై దృష్టిసారించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం "ఈ-కంటెట్ పాఠ్యాంశాలపై సదస్సు"ను నిర్వహించారు.

## నిర్మాణాలలో జియాలజీ పాత్ర కీలకం

**ఆగస్టు 7 :-** భూవిజ్ఞానశాస్త్రం యొక్క నిపుణత లేకుండా ఎటువంటి సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాలు చేపట్టలేమని నాణ్యమైన నిర్మాణాలలో భూవిజ్ఞానశాస్త్ర విభాగం కీలక పాత్ర పోషిస్తుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ జియాలజీ విభాగం ఆధ్వర్యంలో "రిసెంట్ ట్రెండ్స్ ఇన్ రాక్ మెకానిక్స్ అండ్ ఇంజనీరింగ్ జియాలజీ" అనే అంశంపై నేషనల్ వెబినార్ ను నిర్వహించారు.

## సాంకేతిక విద్యాబోధన నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి

**ఆగస్టు 12 :-** కోవిడ్-19 కారణంగా విద్యారంగం ఎన్నడు లేని విధంగా అనేక సవాళ్ళను ఎదుర్కొవలసి వస్తుందని ఈ నేపథ్యంలో సాంకేతిక విద్యాబోధన నైపుణ్యాలను మెరుగుపరచుకొని విద్యను అందించడమే సరైన మార్గమని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల ఆన్ లైన్ అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ బుధవారం నుండి ప్రారంభమైంది. "డిజిటల్ నైపుణ్యాన్ని మెరుగుపరుచుట : పరిశోధన మరియు బోధనా నైపుణ్యాలను మెరుగుపరచుట (Enhancing Digital Proficiency : A Platform For Refining The Research and Teaching Skills) అనే అంశంపై జరుగుతున్న కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ కో.అర్డినేటర్ డా.బి.కెజియారాణి కన్వీనర్ గా, డా.డి.అజయ్ రత్నం కో. కన్వీనర్గా వ్యవహరించారు.

## పుస్తకాలతో స్నేహం చేయండి



**ఆగస్టు 12 :-** పుస్తక పఠనం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని విద్యార్థులు పుస్తకాలతో స్నేహం చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వ విద్యాలయం డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో బుధవారం ఎస్.ఆర్.రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని "నేషనల్ లైబ్రేయన్స్ డే" ను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ హాజరై ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**ఆగస్టు 14 :-** ఇంటిని పరిశుభ్రంగా ఉంచినట్లు దేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తల్లిదండ్రులు గురువులు సమాజ పరిశుభ్రత పై పిల్లలకు అవగాహన కల్పించాలని ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం మరియు మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఆన్లైన్ వెబినార్ నిర్వహించారు. "స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్" అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్ హాజరయ్యారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ కాలుష్యం కోరల్లో జీవిస్తున్న నేటి ఆధునిక సమాజంలో స్వచ్ఛత కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యం పెరిగిందని అన్నారు.

## అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌కు విశేష ఆదరణ

**ఆగస్టు 14 :-** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఐదు రోజుల ఆన్ లైన్ అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. "డిజిటల్ నైపుణ్యాన్ని మెరుగుపరుచుట : పరిశోధన మరియు బోధనా నైపుణ్యాలను మెరుగుపరచుట (Enhancing Digital Proficiency : A Platform For Refining The Research and Teaching Skills) అనే అంశంపై జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ కో.అర్డినేటర్ డా.బి.కెజియారాణి కన్వీనర్ గా, డా.డి.అజయ్ రత్నం కో.కన్వీనర్ గా వ్యవహరించారు.

## సమిష్టి కృషితో గ్రామాభివృద్ధికి కృషి చేద్దాం



**ఆగస్టు 19 :-** దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను అభివృద్ధి చేయడంలో సమష్టిగా కృషి చేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం మరియు మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఒక రోజు ఆన్లైన్ వర్క్ షాపును నిర్వహించారు. "గ్రామీణ వ్యవస్థాపకత" అనే అంశంపై జరిగిన ఈ వర్క్ షాపు కు ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్ హాజరయ్యారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు అధిక సంఖ్యలో ప్రజలు వలస వెలుతున్నారని దీనితో గ్రామాలు కుదేలవుతున్నాయని అన్నారు.

## స్వాతంత్ర స్ఫూర్తితో దేశాభివృద్ధికి, వర్సిటీ అభివృద్ధికి కృషి చేద్దాం



**ఆగస్టు 15 :-** స్వాతంత్ర స్ఫూర్తితో దేశాభివృద్ధికి, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేద్దామని కోవిడ్19 వంటి విపత్కర సమయంలో దేశ ప్రజలంతా సమైక్యంగా దేశభక్తిని చాటుకున్నారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం 74 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను భౌతిక దూరం పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం క్యాంపస్ లతో పాటు ఉభయగోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలలను ఉద్దేశించి వీసీ ప్రసంగించారు. స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరిస్తూ వారికి నివాళులర్పించారు.

## సమాఖ్య పరిపాలనతో విపత్తులను అధిగమించవచ్చు

**ఆగస్టు 20 :-** భారతదేశం బలమైన ఏకకేంద్ర లక్షణాలు కలిగిన సమాఖ్య ప్రభుత్వమని, సమాఖ్య పరిపాలన ద్వారా కోవిడ్19 వంటి విపత్తులను సమర్ధవంతంగా అదిగమించవచ్చునని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ పోలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. "భారతదేశంలో సమాఖ్య పరిపాలన బీ కోవిడ్19 నేపథ్యంలో దాని ప్రమాణాలు, తీరు తెన్నులు" అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ప్రసంగించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలను విభజిస్తూ రెండు ప్రభుత్వాలు తమతమ పరిధిలో పని చేసి సమర్ధవంతమైన పరిపాలనను అందిస్తుందన్నారు.

అసత్యమైన దానికి దూరంగా ఉండు. సత్యాన్నే అంటిపెట్టుకొని ఉంటే విజయం సాధించగలం.

## ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్‌తో ఎన్నో ఫలితాలు

**ఆగష్టు 20 :-** ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ తో ఎన్నో ఫలితాలు ఉన్నాయని అన్ని రంగాల్లో ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి విజయాలను సాధిస్తున్నారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటర్నేషనల్ ఈ-వర్క్ షాపును నిర్వహించారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ ఇండస్ట్రీ ఆటోమేషన్ అండ్ అగ్రికల్చర్" అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ప్రసంగించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ మనిషి మాదిరిగా పని చేసే కంప్యూటర్లను, రోబోలను ఉపయోగించి ఎన్నో ప్రయోగాలు జరిపి విజయాలను సాధిస్తున్నారని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్య, వైద్య, పారిశ్రామిక వంటి అన్ని రంగాలలో విజయాలను సాధిస్తున్నారని తెలిపారు.

## నన్నయలో హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారి



**ఆగష్టు 25 :-** తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా కోవిడ్ 19 విజృంభిస్తున్న నేపథ్యంలో కోవిడ్ కట్టికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అన్ని రకాల జాగ్రత్తలు వహిస్తుంది. దీనిలో భాగంగా రెండు రోజుల పాటు విశ్వవిద్యాలయానికి సెలవు ప్రకటించి విశ్వవిద్యాలయం క్యాంపస్ మొత్తం హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయిస్తున్నారు. దీనిని పరిశీలించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు విశ్వ విద్యాలయ క్యాంపస్ లు, అనుబంధ కళాశాలలను ఉద్దేశించి మాట్లాడారు. కోవిడ్ 19 విజృంభిస్తున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయ క్యాంపస్ లలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. విశ్వవిద్యాలయం క్యాంపస్ రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలల తరగతి గదుల్లోను, స్టాఫ్ రూమ్ లలోను మరియు కేంద్ర పరిపాలన భవనంలోని అన్ని విభాగాలలో పూర్తిగా హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించామని చెప్పారు.

## అన్ని శాస్త్రాలకు గణితం అమ్మలాంటిది

**ఆగష్టు 27 :-** సైన్స్, ఇంజనీరింగ్, ఆర్ట్స్ అండ్ కామర్స్, ఎడ్యూకేషన్ వంటి అన్ని శాస్త్రాలకు గణితం అమ్మలాంటిదని గణితశాస్త్రానికి ఎంతో విస్తృత పరిధి, ప్రాధాన్యం ఉన్నాయని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ మ్యాథ్మెటిక్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఒక రోజు వెబినార్ ను నిర్వహించారు. DIFFERENTIAL EQUATION MODELS IN MATHEMATICAL MODELLING అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ప్రసంగించారు.

## భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

**ఆగష్టు 26 :-** కోవిడ్ 19 కారణంగా ప్రపంచంలోని అన్ని దేశాలతో పాటు భారత ఆర్థిక వ్యవస్థ కూడా నష్టపోయిందని, మానవ వనరులను సహజ వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మేధావులు, ఆర్థికవేత్తలు కృషి చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఒక రోజు వెబినార్ ను నిర్వహించారు. "రిసెంట్ ట్రెండ్స్ ఇన్ ఇండియాన్ ఎకానమి : చాలెంజస్ అండ్ రివైవల్ మెస్యూర్స్" అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ప్రసంగించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ కోవిడ్ 19 కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ కుదేలయిందని 8 శాతం నుండి జీడీపీ 5 శాతానికి తగ్గిందని అలాగే 25 శాతానికి నిరుద్యోగం చేరిందని చెప్పారు. లాక్ డౌన్ కారణంగా పరిశ్రమలకు అపారమైన నష్టం వాటిల్లిందని, చిన్న తరహా పరిశ్రమలు దివాలా తీసాయని అన్నారు.

## ఐఎస్ఓ సర్టిఫికేషన్ సాధించాలి

**ఆగష్టు 27 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి రెండు నెలల్లో ఐ.ఎస్.ఓ సర్టిఫికేషను సాధించాలనే లక్ష్యంతో సమష్టిగా కృషి చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం "ట్రైనింగ్ ఆన్ ఐ.ఎస్.ఓ 9001 అవేర్నెస్" అనే ఆన్ లైన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ సాధనలో భాగంగా ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ అవసరం అవుతుందని అన్నారు. విశ్వవిద్యాలయానికి రెండు నెలల వ్యవధిలో ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ సాధించాలనే లక్ష్యంతో సమష్టిగా కృషి చేయాలని చెప్పారు.

## బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేస్తాం



**ఆగష్టు 28 :-** విశ్వవిద్యాలయంలోని రెండు ఎకరాల విస్తీర్ణంలో బొటానికల్ గార్డెన్ ను ఏర్పాటు చేస్తామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలోని ఈసీ హాల్ లో బొటానికల్ గార్డెన్ కమీటీతో వీసీ సమావేశం అయ్యారు. వీసీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు అన్ని విశ్వవిద్యాలయాల్లో బోటానికల్ గార్డెన్లను ఏర్పాట్లుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని అన్నారు. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో బొటానికల్ గార్డెన్ ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

## నన్నయలో భాష, క్రీడా దినోత్సవ వేడుకలు



**ఆగష్టు 29 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో తెలుగు భాష మరియు జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ఈసీ మెంబర్ ఆచార్య కొట్టి శ్రీరమేష్ లు గిడుగు రామమూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు వాడుక భాషలో నేడు ప్రసార, ప్రచార మాధ్యమాలు, అపారమైన సాహిత్యం, రచనలు వస్తున్నాయంటే దానికి గిడుగు పిడుగులా చేసిన కృషే కారణమని కొనియాడారు. అలాగే ధ్యాన్ చంద్ హాకీలో తనదైన శైలిలో ప్రతిభను కనపరచి హాకీమాంత్రికుడిగా ఎదిగి క్రీడా స్ఫూర్తిని నింపారని అన్నారు. తెలుగు భాషపైనా, క్రీడల్లోను విద్యార్థులంతా పట్టు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈసీ మెంబర్ ఆచార్య కొట్టి శ్రీరమేష్ మాట్లాడుతూ గతంలో పాఠశాలల్లో క్రీడలకు ఎంతో ప్రాధన్యతను ఇచ్చే వారని, తెలుగు భాషపై ప్రతీ విద్యార్థికి పట్టు ఉండేదని గుర్తుచేసారు.

## సెప్టెంబర్

## ప్రణబ్ ముఖర్జీ మృతి దేశానికి తీరనిలోటు



**సెప్టెంబర్ 1 :-** భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మృతి దేశానికి తీరని లోటు అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం ఈసీ హాల్ లో మంగళవారం ప్రణబ్ ముఖర్జీ మృతిపై సంతాప సభను ఏర్పాటు చేసారు. దీనిలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రణబ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## కోవిడ్-19 ఒత్తిళ్ళ నుండి విజ్ఞానం వైపు మనసు మళ్ళించండి

**సెప్టెంబర్ 3 :-** కోవిడ్ 19 వైరస్ పై ఆందోళనలకు, ఒత్తిళ్ళకు గురికావడం ద్వారా మానసిక రుగ్మతలు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణలు పాటిస్తూ విజ్ఞానం వైపు మనసును మళ్ళించుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గురువారం యూనివర్సిటీలో "మేనేజింగ్ కెరియర్, స్ట్రెస్ అండ్ ఎంక్సైటీ డ్యూరింగ్ అండ్ ఆఫ్టర్ కోవిడ్-19" అనే అంశంపై జాతీయ వెబినార్ ను నిర్వహించారు. యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డా.ఎన్. ఉదయభాస్కర్ కన్వీనర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరయ్యారు. వీసీ మాట్లాడుతూ కోవిడ్ 19 వైరస్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్వీయనియంత్రణ పాటించాలని అన్నారు.

## నూతన విద్యా విధానంతో నాణ్యత పెరుగుతుంది

**సెప్టెంబర్ 5 :-** నూతన విద్యా విధానం 2020 ద్వారా విద్యా వ్యవస్థలో కీలక మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, విద్య వ్యవస్థలో నాణ్యత పెరుగుతుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో "నేషనల్ ఎడ్యుకేషన్ పాలసి 2020 : ట్రాన్సఫార్మషనల్ రిఫార్మ్స్ ఇన్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఆఫ్ ఇండియా" అనే అంశం నేషనల్ వెబినార్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై కీలక ఉపన్యాసం చేశారు. వీసీ మాట్లాడుతూ 34 సంవత్సరాల తరువాత నూతన విద్యా విధానం ద్వారా ప్రాథమిక విద్య నుండి పిహెచ్.డీ వరకు ఎన్నో కీలక మార్పులు జరగనున్నాయని అన్నారు. 6 వ తరగతి నుండి ఒకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 8 నుండి 11 వరకు విద్యార్థులు సబ్జెక్టులను ఎంచుకోవచ్చునని తెలిపారు. అన్ని గ్రాడ్యుయేషన్ కోర్సులో మేజర్ మరియు మైనర్ సబ్జెక్టులు ఉంటాయని చెప్పారు.

## నన్నయలో ఫిట్ ఇండియా రన్



**సెప్టెంబర్ 5 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా రన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విశ్వవిద్యాలయ క్యాంపస్ లో నిర్వహించిన ఫిట్ ఇండియా రన్ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ కో.ఆర్డినేటర్ డా.బి.కెజియా రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతీ రోజు ఉదయాన్నే వ్యాయమం చేయడం ద్వారా దేహ దారుడ్యం కలిగి మనసు ప్రశాంతంగా ఉంటుందని చెప్పారు. విద్యార్థులు ప్రతీ రోజు కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని తెలియజేసారు.

## నిబద్ధతతో పని చేయండి

**సెప్టెంబర్ 12 :-** కోవిడ్ 19 వంటి కష్టకాలంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అధ్యాపకులంతా నిబద్ధతతో పని చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేసారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రి, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ ల అధ్యాపకులతో ఏర్పాటు చేసిన ఆన్ లైన్ సమావేశంలో ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఉపన్యసించారు. కోవిడ్ నేపథ్యంలో అధ్యాపకులు నిర్వహించిన వెబినార్లు, ఆన్ లైన్ సదస్సులు, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లు విద్యార్థులకు పరిశోధకులకు ఎలా సద్వినియోగం చేసుకున్నారు అనే అంశాలను ప్రస్తావించారు. కోవిడ్ నేపథ్యంలో అధ్యాపకులంతా ఈ-కంటెంట్ బోధనా విధానాలను అభివృద్ధి పరచుకోవాలని తెలియజేసారు.

## విద్యా, క్రీడా, సేవా రంగాలపై అవగాహన కల్పించాలి



**సెప్టెంబర్ 8 :-** విద్యా, క్రీడా, సేవా రంగాలపై గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని, వీటికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యే విధంగా పర్యావేక్షించాలని ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫర్ స్పోర్ట్స్ స్కాటింగ్ అండ్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఎన్.బి. నాయక్ అన్నారు. విశ్వవిద్యాలయంలో కన్వెన్షన్ సెంటర్ లో మంగళవారం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫర్ స్పోర్ట్స్ స్కాటింగ్ అండ్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన రాష్ట్ర స్థాయి రివ్యూ మీటింగ్ ను నిర్వహించారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి ముగ్గురు ప్రతినిధులు చొప్పున ఈ సమావేశానికి హాజరైయ్యారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎఫ్.ఐ.ఎస్.ఎస్.ఇ కమీషనర్ ఎన్.బి.నాయక్ మాట్లాడుతూ మినిస్టరీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ లో భాగంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫర్ స్పోర్ట్స్ స్కాటింగ్ అండ్ ఎడ్యుకేషన్ పని చేస్తుందని అన్నారు.

## పరీక్షల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు



**సెప్టెంబర్ 11 :-** ఈ నెల 14వ తేది నుండి డిగ్రీ మరియు పీజీ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కోవిడ్ దృష్టిలో పెట్టుకొని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయం శుక్రవారం పరీక్షల నిర్వహణకు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లుపై వీసీ మాట్లాడారు. డిగ్రీ, పీజీ ఫైనల్ ఇయర్ పరీక్షలను 14వ తేది నుండి ప్రత్యేక ఏర్పాట్లు నడుమ ప్రారంభిస్తున్నామని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని మొత్తం 139 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని వీటిలో 113 డిగ్రీ పరీక్ష కేంద్రాలుగాను, 26 పీజీ పరీక్షా కేంద్రాలుగాను విభజించామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కోవిడ్ ను కట్టడి చేయాలనే ఉద్దేశంతో అన్ని పరీక్ష కేంద్రాలను పూర్తిగా పరిశుభ్రపరచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దీనిలో భాగంగా అన్ని పరీక్ష కేంద్రాలకు సోడియం హైపోక్లోరైడ్ ద్రావణం, శానిటైజర్లు, మాస్కులను విశ్వవిద్యాలయమే సరఫరా చేస్తుందని చెప్పారు. ఆయా పరీక్షా కేంద్రాల సామర్థ్యాన్ని బట్టి పరిశుభ్రతకు అవసరమైన వనరులను ఉభయగోదావరి జిల్లాల్లోని అన్ని పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక వాహనాలలో ఇప్పటికే పంపించడం జరిగిందని తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఆరవ సెమిస్టర్ (ఫైనల్ ఇయర్) పరీక్షలు 23 వేల మంది వ్రాస్తున్నారని వీరిలో 13 వేల మంది సైన్స్ విద్యార్థులు, 10 వేల మంది ఆర్ట్స్ అండ్ కామర్స్ విద్యార్థులు ఉన్నారని చెప్పారు.

**ఎదుగుదలను నిరోధించే ప్రతికూల పరిస్థితుల మధ్యలో వికసించి, పెంపొందడమే జీవితం!**

## ఆవిష్కరణల దిశగా నూతన విద్యా విధానం

**సెప్టెంబర్ 10 :-** ఆవిష్కరణల దిశగా నూతన విద్యా విధానం ఉండబోతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు %××ు ూాస్త్రుతీఖ్రీఖ% మరియు భారతీయ విజ్ఞాన మండలి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జాతీయ వెబినార్ ను నిర్వహించారు. ROLE OF EMERGING THCHNOLOGIES AND ENTREPRENEURSHIP IN REALISING THE VISION OF NEP-2020 అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. మూడు దశాబ్దాలుగా విద్యా రంగంలో లేని ఎన్నో అవకాశాలు నూతన విద్యా విధానంలో ఉన్నాయని అన్నారు. విద్యార్థులను నూతన ఆవిష్కరణల దిశగా నడిపేందుకు నూతన విద్యా విధానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వినూత్న విద్యా విధానం, ఆలోచనలు, ఆవిష్కరణలు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక నైపుణ్యాలు మొదలైన ఎన్నో ప్రయోజనాలు నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థులకు అందుతాయని తెలిపారు.

## నాక్ గుర్తింపును త్వరగా సాధించాలి

**సెప్టెంబర్ 12 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు కోసం చేస్తున్న ప్రయత్నాలు వేగవంతం చేయాలని నాక్ గుర్తింపును త్వరగా సాధించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. శనివారం యూనివర్సిటీ నాక్ కమిటీ సభ్యులతో వీసీ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు ఎంతో అవసరమని ప్రతీ ఒక్కరూ నాక్ సాధన కోసం పని చేయాలని అన్నారు. నాక్ ద్వారా అనేక నిధులు సమకుర్చుకొని విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

## ప్రశాంతంగా డిగ్రీ, పీజీ ఫైనల్ ఇయర్ పరీక్షలు



**సెప్టెంబర్ 14 :-** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ మరియు పీజీ ఫైనల్ ఇయర్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమై ప్రశాంతంగా జరిగాయి. విశ్వవిద్యాలయ క్యాంపస్ లోని పరీక్షా కేంద్రాలను, గైట్ కళాశాల మరియు కందుకూరి రాజ్యలక్ష్మీ మహిళా కళాశాలలోని పరీక్ష కేంద్రాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, కోవిడ్ నిబంధనల అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దీనికి సంబంధించి వీసీ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లోని 139 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని వీటిలో 113 డిగ్రీ పరీక్ష కేంద్రాలుగాను, 26 పీజీ పరీక్షా కేంద్రాలుగాను విభజించి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

## వినూత్న ఆలోచనలతో గొప్ప ఇంజనీర్స్‌గా ఎదగాలి




**సెప్టెంబర్ 15 :-** దేశాభివృద్ధికి ఉపయోగపడే వినూత్న ఆలోచనలతో గొప్ప ఇంజనీర్స్ గా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు ఎదగాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం జాతీయ ఇంజనీర్స్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా అద్విక 2K20 ను నిర్వహించారు. ఈ కార్యక్రమాలనికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో తనదైన ప్రత్యేక ముద్రను వేసుకొన్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యను విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ రంగంలో రాణించాలంటే ఎప్పటికప్పుడు శాస్త్రీయమైన ఆలోచనలతో ముందుకు సాగాలని తెలిపారు.

## నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం



**సెప్టెంబర్ 17 :-** విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్స్ తో గురువారం ఉన్నత విద్యా మండలి వీడియో కన్ఫిరెన్సును నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు వీడియో సమావేశంలో పాల్గొని దీనికి సంబంధించిన వివరాలను తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని విద్యార్థులందరికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంగా ఈ విడియో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. దీనిలో విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నత విద్యా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సతీష్ చంద్ర, ఉన్నత విద్యా నియంత్రన మండలి చైర్మన్ జస్టీస్ ఈశ్వరయ్య, యాప్సీ చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి మరియు విశ్వవిద్యాలయ ఉపకులపతులు హాజరైయ్యారని తెలిపారు. విశ్వవిద్యాలయాలు తమ పరిధిలో ఉన్న అన్ని అనుబంధ కళాశాలల వసతులను, నాణ్యత ప్రమాణాలను పూర్తిగా పరిశీలించి వచ్చే నెల 15వ తేదినాటికి నివేదికను సమర్పించమని తెలియజేసారని అన్నారు.

## నూతన విద్యా విధానంతో యువతకు బంగారు భవిష్యత్

**సెప్టెంబర్ 19 :-** ప్రపంచ దేశాలలో ఎక్కువ యువత ఉన్న దేశం భారతదేశమని నూతన విద్యా విధానంతో యువతరానికి ఎక్కువ మేలు జరుగుతుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో Resurrection Planning For Academic Continents (NAP-2020) అనే అంశంపై ఒక రోజు కార్యశాలను నిర్వహించారు.

## 'నన్నయ' 9 స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు



**సెప్టెంబర్ 21 :-** 2020-21 విద్యాసంవత్సరంలో దేశం వ్యాప్తంగా నైపుణ్యాభివృద్దిని పెంచేందుకు యూజీసీ విడుదల చేసిన కోర్సులు, నిధులలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి స్థానం దక్కడం హర్షనీయమని, తొమ్మిది రకాల కోర్సుల ఏర్పాటుకు యూజీసీ ఆమోదం తెలియజేసిందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో సోమవారం దీనికి సంబంధించిన వివరాలను తెలియజేసారు. యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నుండి పిహెచ్.డి, పీజీ డిప్లమా, సర్టిఫికెట్టు ప్రోగ్రామ్ లకు సంబంధించిన తొమ్మిది కోర్సులను ఏర్పాటు చేయాలని యూజీసీ పరిధిలోని నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్(NSQF)కు దరఖాస్తూ చేసామని అన్నారు.

## ఇంజనీరింగ్ రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ పోటీల ఫలితాలు విడుదల



**సెప్టెంబర్ 21 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయాలనే ఆలోచనతో ఆదికవి నన్నయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆన్ లైన్ పోటీల ఫలితాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు విడుదల చేసారు. అలాగే స్టూడెంట్ సపోర్ట్ సర్వీస్ పేరుతో ఇంజనీరింగ్ విద్యార్థులు రూపొందించిన యాప్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ యాప్ విద్యార్థులకు అధ్యాపకులకు మధ్య విద్యా పరమైన సేవలు అందించేందుకు ఉపయోగ పడనుంది. దీనిపై వీసీ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సృజనాత్మకతతో మరిన్ని సాంకేతికపరమైన అభివృద్ధిని సాధించాలని తెలియజేసారు. అలాగే అన్ లాక్ ది లాక్ పేరుతో నిర్వహించిన ఆన్ లైన్ పోటీల విజయతల వివరాలను ప్రకటించారు.

## శాంతియుత జీవనమే సౌభాగ్యం పీస్ లోగోను ఆవిష్కరించిన వీసీ



**సెప్టెంబర్ 22 :-** మానవులంతా సమానమనే భావనతో శావంతియుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్ సౌభాగ్యంగా ఉంటుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం సామాజిక వేత్త డా.అద్దంకి రాజా నెలకొల్పిన గ్లోబల్ పీస్ అండ్ కల్చరల్ అసోషియేషన్ లోగో ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాధ రావు, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ శాంతియుత జీవనమే అందరి సౌభాగ్యమని అందుకు తమవంతు ప్రయత్నం చేయాలన్నారు.

## కలం పత్రిక వెబ్ సైట్ ఆవిష్కరించిన వీసీ



**సెప్టెంబర్ 22 :-** రానున్న రోజులలో డిజిటల్ మీడియాకు ఎంతో ప్రాధన్యత ఉంటుందని విలువలతో కూడిన వార్తలను ప్రజలకు అందించడం ద్వారా దాని భవిష్యత్ ఆదారపడుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం కలం పత్రిక వెబ్ సైట్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సకల కళల సమాహారంగా కలం పత్రిక ఉండాలని డిజిటల్ డియా రంగంలో నూతన ఆవిష్కరణలతో మరింత అభివృద్ధిని సాధించాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రసార, ప్రచార మాధ్యమాలు అధికంగా ఉన్నాయని రానున్న కాలంలో కోకొల్లలుగా విస్తరిస్తాయని అన్నారు. అన్ని రంగాలతో పాటు మీడియా రంగంలో కూడా పోటీ తత్వం విస్తృతంగా పెరిగిందని చెప్పారు.

## వృత్తి విద్యలో పట్టు సాధించాలి

**సెప్టెంబర్ 29 :-** వృత్తి విద్యలో విద్యార్థులు పట్టు సాధించాలని నూతన విద్యా విధానం ద్వారా అనేక అవకాశాలు విద్యార్థులకు ఉన్నాయని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం మరియు వృత్తి విద్య కోర్సులపై మంగళవారం విశ్వవిద్యాలయంలో వర్క్ షాపు ను నిర్వహించారు. మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ అండ్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్కషాపు కు ముఖ్య అతిథిగా వీసీ హాజరై ఉపన్యసించారు.

## డిగ్రీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన నన్నయ రిజిస్ట్రార్



**సెప్టెంబర్ 23 :-** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్ష కేంద్రాలను రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు పరిశీలించారు. బుధవారం తాడేపల్లిగూడెంలోని డి.ఆర్.జి మెన్ అండ్ ఉమెన్ కళాశాలలను, జి.ఎం.ఆర్ విద్యార్థి డిగ్రీ కళాశాలను, శ్రీవాసవి డిగ్రీ కళాశాలను మరియు భీమవారంలోని బి.వి.రాజు కళాశాలను ఆయన పరిశీలించారు. దీనిపై రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో 113 డిగ్రీ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు కోవిడ్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు.

## "నన్నయ"లో రాజ్యాంగ ప్రతిని ఏర్పాటు చేసిన వీసీ



**సెప్టెంబర్ 24 :-** భారత ప్రభుత్వం నుండి రాజ్యాంగ అధికారిక ప్రతిని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఇటీవల పంపించడం జరిగింది. దీనిని విశ్వవిద్యాలయంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయంలో ప్రత్యేక గాజు పెట్టిలో సందర్శనార్థమై ఏర్పాటు చేసారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గురువారం దీనిని ప్రారంభించి అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోని ఏ దేశానికి లేనంత మహోన్నతమైన లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగమని కొనియాడారు. విద్యార్థులకు, అధ్యాపకులకు భారత రాజ్యాంగం స్ఫూర్తి దాయకంగా ఉండాలనే ఉద్దేశంతో గ్రంథాలయంలో ప్రదర్శనార్థమై ఏర్పాటు చేసామని చెప్పారు. భారత రాజ్యాంగంలోని ప్రాధమిక హక్కులలో సమానత్వపు హక్కు ద్వారా ప్రజలంతా చట్టం ముందు సమానులేనని అన్నారు.

## పీజీ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన వీసీ జగన్నాథరావు



**సెప్టెంబర్ 28 :-** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ సైన్స్ విద్యార్థులకు ఫైనల్ ఇయర్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమైయ్యాయి. విశ్వవిద్యాలయ క్యాంపస్ లోని సైన్స్ కళాశాల భవనంలో పరీక్షా కేంద్రాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథ రావు పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, కోవిడ్ నిబంధనల అమలు తదితర అంశాలను క్షుణంగా పరిశీలించారు. దీనికి సంబంధించి వీసీ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లోని 21 పరీక్షా కేంద్రాలలో సైన్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని సుమారు 2000 మంది విద్యార్థులు ఈ పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 97 శాతం విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు.

**లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధాసక్తుల్ని, లక్ష్యసాధనలో సైతం చూపించాలి. విజయ రహస్యమంతా ఇదే.**

# నన్నయవాణి వారపత్రికను ఆవిష్కరించిన వీసీ

**అక్టోబర్ 5 :-** తొలి తెలుగు విశ్వవిద్యాలయ వారపత్రిక "నన్నయవాణి" పేరుతో ఆన్లైన్ లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాయం మీడియా సెల్ నుండి ప్రచురించబడుతుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో సోమవారం "నన్నయవాణి" తొలితెలుగు విశ్వవిద్యాలయ వారపత్రికను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఏ విశ్వవిద్యాలయంలో లేని విధంగా తొలిసారి తెలుగులో వారపత్రికను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ నుండి ఆన్లైన్ లో ప్రచురించాలని సంకల్పించామన్నారు. విశ్వవిద్యాలయంలలో ఉన్న తొలితెలుగు వారపత్రికగా నన్నయవాణి చరిత్రలో నిలవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయంగా 432 అనుబంధ కళాశాలలు, లక్షకు పైగా విద్యార్థులు ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి సమాచార వ్యవస్థను బలోపేతం చేయడం ఎంతో అవసరమని అన్నారు. విశ్వవిద్యాలయ సమాచారాన్ని విశ్వమంతా ఆన్లైన్ ద్వారా తెలియజేయడం ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు విద్యాపరమైన సమాచారాన్ని అందించాడనికి దోహదపడుతుందని అన్నారు. విశ్వవిద్యాలయం నుండి ప్రతీ సోమవారం "నన్నయవాణి" యూనివర్సిటీ వెబ్ సైట్, వాట్సప్, ఫెస్ బుక్, తదితర సోషల్ మీడియా సాధనాల ద్వారా ప్రజలందరికి అందుతుందని చెప్పారు. నన్నయవాణి కి గౌరవ సంపాదకులుగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, ప్రధాన సంపాదకులుగా రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, సంపాదకులుగా తెలుగుశాఖ సహాయాచార్యులు డా.తలారివాసు, యూనివర్సిటీ పీఆర్వో పువ్వల ఆనంద్ వ్యవహరిస్తున్నారని అన్నారు. నన్నయవాణిలో విశ్వవిద్యాలయ వార్తలు, ప్రత్యేక అంశాలపై సంపాదకీయం, మన కళాశాల పేరుతో అనుబంధ కళాశాలల చరిత్ర, విద్యార్థిలోకం పేరుతో విద్యార్థుల సృజనాత్మకమైన కవితలు, ఫోటోలు, క్లుప్తవ్యాసాలు, రచనలు, స్ఫూర్తిగా నిలిచిన పూర్వ విద్యార్థుల ప్రతిభలు వంటి అంశాలు ఉంటాయని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఉపయోగపడే అనేక అంశాలను నన్నయవాణి ద్వారా అందిస్తామని చెప్పారు. ఉభయ ,గోదావరి జిల్లాలోని అధ్యాపకులకు, విద్యార్థు లకు, పరిశోధకులు, విద్యావేత్తలకు, మేధావులు తమతమ అమూల్యమైన సమాచారాలను డిటిపి రూపంలో nannayavani@aknu.edu.in కు మెయిల్ చేయవచ్చునని తెలిపారు.



## ❀ అక్టోబర్ ❀

### మహాత్ముడే మనకు ఆదర్శం



**అక్టోబర్ 2 :-** కులాలుగా, మతాలుగా, ప్రాంతాలుగా విడిపోయిన భారతదేశాన్ని సమైక్యపరచి అహింస మార్గంలో దేశ స్వాతంత్రానికి పాటుపడిన మహాత్ముడే మనందరికి ఆదర్శం కావాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గాంధీజీ 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనిర్సిటీ ఈసీ హాల్ లో నిర్వహించిన ఈ సమావేశానికి విశ్వవిద్యాలయం అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హాజరైయ్యారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

### యువత అహింస మార్గంలో పయనించాలి

**అక్టోబర్ 2 :-** నేటి ఆధునిక ప్రపంచంలో హింస వెర్రితలలు వేస్తుందని అహింస మార్గంలో యువత పయనించి దేశాభివృద్ధి సమాజాభివృద్ధికి పాటుపడాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదికవి నన్నయ విశ్వవిద్యలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో వెబినార్ ను నిర్వహించారు. "రిలవెన్స్ ఆఫ్ గాంధీజం ఇన్ టూడేస్ యూత్" అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు ఎన్.ఎస్.ఎస్ కో.ఆర్డినేటర్ డా.బి.కెజియరాణి కన్వీనర్ గా వ్యవహరించగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు.

### 16 నుండి నన్నయ సెట్ పరీక్షలు



**అక్టోబర్ 3 :-** ఈ నెల 16వ తేదీ నుండి 19వ తేది వరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాల కొరకు "నన్నయ సెట్-2020" పరీక్షలను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం నన్నయ సెట్ 2020 పరీక్షలకు సంబంధించిన టైం టేబుల్ ను వీసీ విడుదల చేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ నెల 16వ తేది నుండి 19వ తేది వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. నన్నయ సెట్ కొరకు 6810 మంది విద్యార్థులు దరఖాస్తూ చేసుకన్నారని తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించామని చెప్పారు. పరీక్ష కేంద్రాలను పెంచామని ఉభయ గోదావరి జిల్లాలతో పాటు విజయవాడ, విశాఖపట్నంతో కలిపి 10 నన్నయ సెట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు.

### విద్యార్థులకు శానిటైజర్లు పంపిణీ



**అక్టోబర్ 3 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బాలుర బాలికల వసతి గృహాలలో విద్యార్థులకు శానిటైజర్ లు పంపిణీ చేసారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. బి కెజియారాణి, బాయ్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ డా.బి. జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాలను చేపట్టారు. ప్రస్తుతం పీజీ సైన్స్ విద్యార్థులకు ఫైనల్ ఇయర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు సంబంధించిన సూచనలను, సలహాలను అందించి శానిటేజర్లు పంపిణీ చేయడం జరిగింది.

### నన్నయ వీసీని కలిసిన భాస్కరరామ్



**అక్టోబర్ 6 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి మరియు ప్రముఖ ఆడిటర్ వి.భాస్కరరామ్ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావును మర్యాద పూర్వకంగా కలిసారు. భాస్కరరామ్ 2017-19వ సంవత్సరంలో విశ్వవిద్యాలయంలో ఎంఎ సైకాలజీ చేసారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం వీసీ ను కలిసి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలకు విద్యా కేంద్రంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత గోదావరి జిల్లా వాసుల అందరిపై ఉందని అన్నారు.

### ఆదివాసి విద్యకు కృషి చేసిన డా.దొర కు అభినందనలు



**అక్టోబర్ 7 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యాకళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న డా.ఆర్.ఎస్. వరహాల దొరను విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అభినందించారు. దశాబ్దికాలంగా ఆదివాసిలకు విద్య, వివిధ మౌళిక సదుపాయలపై శ్రమించినందుకు "గ్లోబల్ మేనేజ్మెంట్ కౌన్సిల్" ఆహ్మదాబాద్ వారు అందించిన "ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కార్" అవార్డును వీసీ చేతుల మీదుగా డా.దొర అందుకున్నారు.

### తెలుగు రాష్ట్రాలలో అత్యధిక వెబినార్లతో నన్నయ టాప్



**అక్టోబర్ 7 :-** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోనే అత్యధిక జాతీయ, అంతర్జాతీయ వెబినార్లను నిర్వహించి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రథమ స్థానంలో నిలిచిందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం 50 వెబినార్ల బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కోవిడ్ 19 ప్రపంచాన్ని సంక్షోభంలోనికి నెట్టేసిందని అన్ని రంగాలు కుదేలయ్యాయని అన్నారు. ఈ పరిస్థితులు విద్యా వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభవాన్ని చూపించాయని చెప్పారు. కోవిడ్ 19, లాక్ డౌన్ వంటి క్లిష్టమైన సమయంలో విద్యా విజ్ఞాన వికాసానికి వినూత్న విధానాలు ఆలోచిం చాలని వెబినార్లు నిర్వహణకు పూనుకున్నామని తెలిపారు. పలు ఉపన్యాసాలను నన్నయ కుటుంబానికి తెలియజేసి వారిని విద్యా ప్రగతివైపు, పరిశోధనలవైపు నడపాలన్న లక్ష్యంతో ప్రారంభించామని అన్నారు.

### ఫార్మాలో మరింత అభివృద్ధి అవసరం

**అక్టోబర్ 20 :-** కోవిడ్ 19 వంటి వైరస్ లను ఎదుర్కొనే సామర్థ్యం గల మందులను తయారు చేయడంలో ఫార్మా రంగంలో మరింత అభివృద్ధి అవసరమని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్ మరియు ఫార్మట్రైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వెబినార్ ను నిర్వహించారు. ఫార్మా మరియు బయోటెక్ రంగాలలో ఆవరణలు మరియు వాగ్దానాలు అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు విభాగాధిపతి డా.పి.విజయనిర్మల కన్వీనర్ గా వ్యవహరించారు.

### చిరస్మరణీయుడు జక్కంపూడి



**అక్టోబర్ 9 :-** గోదావరి జిల్లాలకు ప్రత్యేక విశ్వవిద్యాల యాన్ని ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఏర్పాటు కృషి చేసిన మహనీయుడు దివంగతనేత, మాజిమంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు చిరస్మరణీయుడని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం జక్కంపూడి రామ్మోహన్ రావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథ రావు హాజరై జక్కంపూడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు కృషి చేసిన మహనీయుడు జక్కంపూడి రామ్మోహన్‌రావు చిరస్మరణీయుడని కొనియాడారు.

### యువతకు మానసిక ఆరోగ్యం చాలా అవసరం

**అక్టోబర్ 10 :-** ఆధునిక పోటీ ప్రపంచంలో యువత మానసిక రుగ్మతలకు గురవుతున్నారని, తల్లిదండ్రులు గురువు యువత మానసిక ఆరోగ్యంపై దృష్టిని సారించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవంలో భాగంగా అంతర్జాతీయ వెబినార్ ను నిర్వహించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ, జి.ఎస్.ఎల్ వెల్నెస్ సెంటర్, సృహ అలుమ్ని అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వెబినార్ కు ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై మాట్లాడారు. కోవిడ్ 19 వంటి విపత్కర పరిస్థితులలో మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని అదిగమించేందుకు ఇటువంటి వెబినార్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

### సమాజ హితమైన పరిశోధనలు అవసరం

**అక్టోబర్ 12 :-** నూతన ఆవిష్కరణలతో సమాజానికి ఉపయోగపడే విధంగా పరిశోధనలు ఉండాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో "రీసెర్చ్ మెథడాలజీ" అనే అంశంపై నిర్వహిస్తున్న వారం రోజుల నేషనల్ వర్క్ షాపు సోమవారం ప్రారంభం అయింది. దీనికి ముఖ్య అతిథిగా యాప్సీ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి హాజరై కీలకోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ పరిశోధన పద్ధతులను అనుసరిస్తూ సమాజానికి తెలియని నూతన విషయాలను సమాజ హితమైన అంశాలను పరిశోధనల ద్వారా వెలుగులోనికి తీసుకురావాలని అన్నారు. సంప్రదాయ పరిశోధనలకు భిన్నంగా ఎప్పటికప్పుడు నూతన అంశాలపై ఆవిష్కరించాలని చెప్పారు.

### డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్ష ఫలితాలు విడుదల



**అక్టోబర్ 16 :-** ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసామని 77.76 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం 2017- 19 విద్యా సంవత్సరానికి చెందిన డిగ్రీ విద్యార్థుల పరీక్ష ఫలితాలను వీసీ విడుదల చేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో 22573 మంది విద్యార్థులు డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు వ్రాసారని వారిలో 17552 మంది ఉత్తీర్ణులయ్యారని ఉత్తీర్ణత శాతం 77.76 గా ఉందని అన్నారు.

**పట్టుదల వదలకుండా చేసే ప్రయత్నం చివరకు విజయాన్ని చేకూరుస్తుంది.**

## జాతీయ విద్యావిధానంపై గవర్నర్ వీడియో కాన్ఫరెన్స్



**అక్టోబర్ 16 :-** జాతీయ విద్యావిధానం-2020 ప్రణాళికలు మరియు అమలు పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలతో శుక్రవారం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచంద్రన్ వీడియో కన్ఫరెన్స్ ను నిర్వహించారు. దీనిలో విశ్వవిద్యాలయల ఛాన్సలర్, గనర్నర్ బిశ్వభూషణ్ హరిచంద్రన్ తో పాటు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నత విద్యాశాఖ అధికారులు మరియు విశ్వవిద్యాలయ వీసీ లు, రిజిస్ట్రార్ లు హాజరైయ్యారు. వీడియో సమావేశం అనంతరం దీనికి సంబంధించిన వివరాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేసారు. వీసీ మాట్లాడుతూ నూతన విద్యావిధానంపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రణాళికను తెలియజేసామని చెప్పారు.

## నన్నయ సెట్‌కు పెరుగుతున్న ఆదరణ



**అక్టోబర్ 17 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాల కొరకు ఏర్పాటు చేసిన నన్నయ సెట్ 2020 కి ఆదరణ పెరుగుతుందని, కోవిడ్ సమయంలో కూడా ఎక్కువ మంది విద్యార్థులు నన్నయ సెట్ పరీక్షలను వ్రాస్తున్నారని రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 16వ తేది నుండి 19వ తేది వరకు నన్నయ సెట్ పరీక్షలను నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో సి.ఆర్.రెడ్డి పీజీ కాలేజ్ ఏలూరులో జరుగుతున్న నన్నయ సెట్ పరీక్షల నిర్వహణను రిజిస్ట్రార్ పరిశీలించారు.

## నన్నయ వీసీని కలిసిన ఎన్.ఐ.ఆర్.ఎం ఛీఫ్ సైంటిస్ట్



**అక్టోబర్ 17 :-** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్, బెంగుళూరు డివిజన్ హెడ్ అండ్ ఛీఫ్ సైంటిస్ట్ డా.డి.వి.సుబ్రహ్మణ్యం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావును మర్యాదపూర్వకంగా కలిసారు. విశ్వవిద్యాలయంలో శనివారం వీసీ మొక్కా జన్నాథరావును కలిసి విద్యాపరమైన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డా.డి.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గోదావరి జిల్లాలకు విద్యా కేంద్రంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా తమ గురువు ఆచార్య మొక్కా జగన్నాథరావు ఉండడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. జగన్నాథరావు మార్గదర్శకంలో అనేక మంది విద్యార్థులు ప్రపంచ దేశాలలో ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని తెలిపారు.

## జెస్టోర్ సేవలను ప్రారంభించిన వీసీ జగన్నాథరావు



**అక్టోబర్ 20 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డా.బి.ఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయం సేవల అభివృద్ధిలో భాగంగా జె స్టోర్ సేవలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రారంభించారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై జెస్టోర్ సేవలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 59 పాఠ్యాంశాలకు సంబంధించిన సమాచారం జె స్టోర్ ద్వారా పొందవచ్చునని అన్నారు. విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం క్యాంపస్ తో పాటు కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లకు చెందిన వారు దీనిని ఉపయోగించుకోవచ్చునని చెప్పారు.

## ఫార్మాలో మరింత అభివృద్ధి అవసరం

**అక్టోబర్ 20 :-** కోవిడ్ 19 వంటి వైరస్‌లను ఎదుర్కొనే సామర్థ్యం గల మందులను తయారు చేయడంలో ఫార్మా రంగంలో మరింత అభివృద్ధి అవసరమని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్ మరియు ఫార్మట్రైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వెబినార్ ను నిర్వహించారు. ఫార్మా మరియు బయోటెక్ రంగాలలో ఆవరణలు మరియు వాగ్దానాలు అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు విభాగాధిపతి డా.పి.విజయనిర్మల కన్వీనర్ గా వ్యవహరించారు.

## నన్నయ సెట్ పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలదే అగ్రస్థానం



**అక్టోబర్ 21:-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పీజీ ప్రవేశాల కొరకు నిర్వహించిన "నన్నయ సెట్-2020" పరీక్షా ఫలితాలలో అమ్మాయిలే అగ్రస్థానంలో నిలిచారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం నన్నయ సెట్ 2020 పరీక్షా ఫలితాలను వీసీ విడుదల చేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నన్నయ సెట్ 2020 పరీక్షలను ఈ నెల 16వ తేది నుండి 19వ తేది వరకు నిర్వహించామని అన్నారు. నన్నయ సెట్ కొరకు 6810 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 85 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరై ర్యాంకులను సాధించారని చెప్పారు.

## ఐ.క్యూ.ఎ.సి కార్యాలయాన్ని ప్రారంభించిన వీసీ



**అక్టోబర్ 21:-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అంతర్గత నాణ్యత హామీ విభాగం (Internal Quality Assurance Cell) కార్యాలయాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు బుధవారం ప్రారంభించారు. విశ్వవిద్యాలయంలోని కేంద్రపరిపాలన భవనంలో వీసీ మరియు రిజిస్ట్రార్ కార్యాలయాల మధ్య ఐక్యూఎసి ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపును సాధించే దిశగా ఐక్యూఎసి బృందం పని చేయాలని చెప్పారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నాక్ గుర్తింపును త్వరితగతిన సాధించాలని తెలిపారు. విశ్వవిద్యాలయంలోని అన్ని నాణ్యతా ప్రమాణాలు ఐక్యూఎసి పరిధిలోనికి వస్తాయని అన్నారు.

## విద్యాసంవత్సరం ప్రారంభంపై వీడియో కాన్ఫరెన్స్



**అక్టోబర్ 23:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 2020-21 విద్యా సంవత్సరం ప్రారంభంపై ఉన్నత విద్యా శాఖ వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించింది. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్రటరీ సతీష్ చంద్ర ఐఎఎస్, యాప్షీ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి మరియు అన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతులు, రిజిస్ట్రార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ, పీజీ ప్రవేశాలను గురించి చర్చించడం జరిగింది.

## మహిళలు శక్తి స్వరూపిణులుగా ఎదగాలి



**అక్టోబర్ 28:-** మహిళలు శక్తి స్వరూపిణులుగా ఎదగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మహిళ చట్టాలపై వెబినార్ నిర్వహించారు. "మహిళలపై నేరాలు %--% చట్టపరమైన ధృక్పదం" అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు కన్వీనర్ గా ఎన్.ఎస్.ఎస్ కోఅర్డినేటర్ డా.బి.కెజియారాణి వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. భూమిని తల్లిగా భావించే భారత సంస్కృతిలో మహిళలు శక్తి స్వరూపిణులుగా ఉండాలని అన్నారు.

## సాంబశివరావు కుటుంబానికి ఆర్థిక సహాయం

**అక్టోబర్ 23:-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ఆకస్మిక మరణం పొందిన డి.ఎస్.ఆర్.ఎల్.సాంబశివరావు కుటుంబానికి వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.

## సాహిత్య ప్రయోగశీలి తిలక్



**అక్టోబర్ 26 :-** ఆధునిక తెలుగు సాహిత్యంలో కవిగా, రచయితగా, నాటకకర్తగా, వ్యాస రచయితగా భిన్న కోణాలలో సాహిత్య ప్రయోగశీలిగా శత వసంతాల పాటు తిలక్ సాహిత్యం వర్ధిల్లిందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం "ఆధునిక తెలుగు సాహిత్యం "తిలక్ వైశిష్ట్యం" అనే అంశంపై అంతర్జాతీయ అంతర్జాల సదస్సును నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ మరియు మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్తు అయితంపూడి సంయుక్త ఆధ్వర్యంలో 24వ తేది నుండి 26వ తేది వరకు మూడు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతుంది. దీనికి కన్వీనర్లుగా ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు, డా.కె.వి.ఎన్.డి. వరప్రసాద్ లు వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. వీసీ మాట్లాడుతూ ఇది తిలక్ శతజయంతి సంవత్సరమని తన రచనలతో ఆధునిక తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన అనుభూతివాద కవి తిలక్ అని కొనియాడారు.

## మానసిక వికాసాన్ని పెంపొందించుకోవాలి



**అక్టోబర్ 29 :-** ఆధునిక పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత దూరమవుతుందని అనేక మంది మానసిక రుగ్మతలతో సతమతమవుతున్నారని దానికి భిన్నంగా మానసిక వికాసాన్ని పెంచుకొని ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం స్పృహ సైకాలజీ పూర్వ విద్యార్థుల సంఘం మరియు సైకాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ వర్క్ షాపును నిర్వహించారు. "కథ చెప్పే విధానం ద్వారా మానసిక సమతుల్యత మరియు ప్రశాంతత, మానసిక వికాసానికి విద్యాభివృద్ధికి తోడ్పాటు" అనే అంశంపై జరిగిన ఈ వర్క్ షాపుకు కన్వీనర్ గా విభాగాధిపతి డా.పడాల రాజశేఖర్ వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యాసించారు. కథలు చెప్పటం మన సంస్కృతిలో భాగమని హరికథలు, బుర్రకథలు వంటి ఆనాటి సామాజిక, సాంఘిక, మానసిక, సంఘీభావానికి ప్రతీకలని అన్నారు.

## నాక్ లో మంచి గ్రేడ్ సాధించాలి

**అక్టోబర్ 30 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ సాధించే దిశగా విశ్వవిద్యాలయ నాక్ కమిటీ సభ్యులంతా సమష్టిగా కృషి చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయ నాక్ గుర్తింపుకు సబంధించి మెంటార్ యూనివర్సిటీగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో "పరామర్ష్ ప్రోగ్రామ్" అనే పేరుతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు ఎంతో అవసరమని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి అనుభవాలను, సూచనలు, సలహాలు తీసుకొని త్వరితగతిన నాక్ గుర్తింపు సాధించాలని చెప్పారు.

## నవంబర్

## గూడెంలో వీసీ ఆకస్మిక పర్యటన



**నవంబర్ 5:-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ తో పాటు అనుబంధ కళాశాలల్లో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. తాడేపల్లి గూడెంలోని వాసవి కళాశాల, జిబిఆర్ కళాశాలలోని పరీక్షల నిర్వహణను వీసీ పరిశీలించారు. గూడెం నన్నయ క్యాంపస్ లోని వసతులను, వనరులను పరిశీలించిన అనంతరం అధ్యాపకులతో, విద్యార్థులతో మమేకమయ్యారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో కోవిడ్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలియజేశారు. క్యాంపస్ లోని ప్రస్తుతం ఎంబీఏ, ఫార్మా, కెమిస్ట్రీ కోర్సులు సజావుగా సాగుతున్నాయని అన్నారు. నూతన అడ్మిషన్ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కాబోతోందని చెప్పారు. తాడేపల్లిగూడెం క్యాంపస్ ను బలోపేతం చేసేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రత్యేక అధికారి మరియు రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఆయా విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

## యువత అహింస మార్గంలో పయనించాలి

**అక్టోబర్ 2 :-** నేటి ఆధునిక ప్రపంచంలో హింస వెర్రితలలు వేస్తుందని అహింస మార్గంలో యువత పయనించి దేశాభివృద్ధి సమాజాభివృద్ధికి పాటుపడాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదికవి నన్నయ విశ్వవిద్యలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో వెబినార్ ను నిర్వహించారు. "రిలవెన్స్ ఆఫ్ గాంధీజం ఇన్ టూడేస్ యూత్" అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు ఎన్.ఎస్.ఎస్ కో.ఆర్డినేటర్ డా.బి.కెజియ రాణి కన్వీనర్ గా వ్యవహరించగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు.

**ప్రతి పని మూడు దశలను దాటాలి - అవహేళన, వ్యతిరేకత , తరువాత ఆమోదం!!**

## నన్నయ వీసీకి కేరళ సమాజం అభినందనలు



**నవంబర్ 6 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావుకు కేరళ సమాజం ప్రతినిధులు అభినందనలు తెలియజేసారు. నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అయిన ఆదిత్య కళాశాలలో బిఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ చదువుతున్న 91 మంది విద్యార్థులు కోవిడ్ సమయంలో తమ సొంత ప్రాంతమైన కేరళ రాష్ట్రానికి వెళ్ళిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో యూజీసీ ఉత్తర్వులతో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని కళాశాలలకు డిగ్రీ పరీక్షలు నిర్వహించారు. కోవిడ్, లాక్ డౌన్ ల కారణంగా కేరళ రాష్ట్రం నుండి 91 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి పరీక్షలు వ్రాసేందుకు సాధ్యం కాలేదు. దీనిపై స్పందించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సహృదయంతో కేరళ రాష్ట్రంలోని విద్యార్థులకు ఆన్ లైన్ విధానం ద్వారా ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసారు. వీసీ ఆదేశాల మేరకు అక్టోబర్ 13 నుండి 17 తేదీలలో 91 మంది విద్యార్థులకు ఆన్ లైన్ పరీక్షలు నిర్వహించి రెండు రోజుల్లో ఫలితాలను కూడా వెల్లడించారు. దీనిపై కేరళ సమాజం సెక్రటరీ సి హెచ్. జాన్సన్ విశ్వవిద్యాలయంలో వీసీని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. తమ విద్యార్థుల సమస్యపై స్పందించి సహృదయంతో ప్రత్యేక ఆన్ లైన్ పరీక్షలు నిర్వహించినందుకు కేరళ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అభినందనలు తెలిపారు.

## నన్నయ ఖ్యాతిని దేశ రాజధానిలో చాటాలి




**నవంబర్ 11:-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఖ్యాతిని దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు చాటాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో ప్రీ రిపబ్లిక్ డే పెరెడ్ క్యాంప్ సెలక్షన్స్ 2020-21 ను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్లకు అభినందనలు తెలిపారు. రిజినల్ డైరెక్టర్ ను సన్మానించి జ్ఞాపికను అందజేసారు.



## 'నన్నయ'లో 9 యూజీసీ ఎన్.ఎస్.క్యు.ఎఫ్ ప్రోగ్రామ్స్ ప్రారంభం

**నవంబర్ 6 :-** యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్ నుండి తొలిసారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్.వర్క్ (ఎన్.ఎస్.క్యు.ఎఫ్)లో 9 ప్రోగ్రామ్ లు ప్రారంభించుకొనేందుకు అవకాశం లభించిందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. దీనిపై వీసీ మాట్లాడుతూ 2020-21 విద్యాసంవత్సరంలో దేశ వ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధిని పెంచేందుకు యూజీసీ విడుదల చేసిన కోర్సులు, నిధులలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి తొలిసారిగా స్థానం దక్కడం హర్షనీయమని అన్నారు. తొమ్మిది రకాల కోర్సుల ఏర్పాటుకు యూజీసీ ఆమోదం తెలియజేసిందని చెప్పారు. దీనిలో ఒక పిహెచ్.డి ప్రోగ్రామ్, మూడు పీజీ డిప్లమా ప్రోగ్రామ్స్, ఐదు సర్టిఫికెట్టు ప్రోగ్రామ్ లకు సంబంధించిన తొమ్మిది కోర్సులను ప్రారంభిస్తున్నామని తెలిపారు.

## గురుస్థాన గౌరవాన్ని కాపాడాలి

**నవంబర్ 9 :-** సమాజంలో ఏ వృత్తికి లేని గౌరవం గురువుకు ఉందని దానిని కాపాడుకోవల్సిన బాధ్యత గురువులందరిపై ఉందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపధ్యంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులకు కన్వెన్షన్ సెంటర్ లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని కాపాడాలని అన్నారు. కోవిడ్ నేపథ్యంలో లాక్ డౌన్ సమయంలో ప్రతీ ఒక్కరు వెబినార్లు నిర్వహించి విజ్ఞానాన్ని వికసింపచేసినందుకు అభినందనలు తెలియజేసారు. ప్రస్తుతం నూతన విద్యా సంవత్సరం 2020-21 ప్రారంభమైందని 1/3 వంతు విద్యార్థులు తరగుతులకు హాజరవుతారని చెప్పారు. ప్రత్యేక్షంగా తరగతులకు హాజరైన విద్యార్థులచే ప్రాక్టికల్స్, ల్యాబరేటరి వంటివి పూర్తి చేయించాలని తెలిపారు. బోధన పద్ధతుల్లో అధ్యాపకుల ప్రత్యేక నాణ్యత ప్రమాణాలు పాటించాలని విద్యార్థులను పరిశోధకులుగా తీర్చిదిద్దాలని అన్నారు.

## విద్యా వ్యవస్థలో మహనీయుడు మౌలానా ఆజాద్



**నవంబర్ 11:-** భారతదేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో జాతీయ విద్యా దినోత్సవం మరియు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి వీసీ పూలమాల వేసి నివాళు లర్పించారు.

## పీజీ పరీక్ష ఫలితాలు విడుదల చేసిన వీసీ



**నవంబర్ 11:-** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ పరీక్ష ఫలితాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు బుధవారం విడుదల చేసారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ వెల్లడించారు. ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసామని అన్నారు. ఎం.ఏ, ఎం.కామ్, ఎం.బీ.ఏ, ఎం.ఎస్సీ, ఎంపిఈడీ వంటి 27 రకాల మాస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలు దీనిలో ఉన్నాయని తెలిపారు. 4002 మంది విద్యార్థులు పీజీ పరీక్షలు వ్రాసారని వీరిలో 3234 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారని అన్నారు. ఉత్తీర్ణత శాతం 81గా ఉందని చెప్పారు.

## విద్యలో సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధన్యమివ్వాలి



**నవంబర్ 12 :-** విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానానికి అధిక ప్రాధన్యమివ్వాలని ఆధునిక విధానాలను అనుసరించి నాణ్యమైన విజ్ఞానాన్ని అందించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో "విద్యలో సాంకేతిక పరిజ్ఞానం %--% అనుకులతలు, పర్యావసానాలు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ వెబినార్ ను నిర్వహించారు. దీనికి ఛైర్మన్ గా ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, కన్వీనర్ గా కోర్సు కోఆర్డినేటర్ డా.జి.ఎలీషాబాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అభివృద్ధి చెందుతుందని అన్ని రంగాలు సాంకేతికతతో మంచి ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు.

## డా.జి.వెంకట్రావుకు అరుదైన అవకాశం



**నవంబర్ 20 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో మేథమెటిక్స్ అధ్యాపకులుగా పని చేస్తున్న డా.జి.వెంకట్రావు జెఈఈ మెయిన్స్ పేపర్ సెటింగ్ 2021 కొరకు ఎంపికైయ్యారు. దక్షణ భారతదేశం నుండి తొలిసారిగా జెఈఈ(జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్) ఐటమ్ రైటింగ్ వర్క్ షాప్ కు నన్నయ అధ్యాపకుడు ఎంపిక కావడం హర్షనీయమని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అభినందనలు తెలియజేసారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం డా.జి.వెంకట్రావుకు వీసీ పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు.

## డ్రైవర్ రాజేష్ మృతికి సంతాపం

**నవంబర్ 12 :-** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో బస్సు డ్రైవర్ పని చేస్తున్న పసలపూడి రాజేష్ (38) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. దీనికి సంబంధించిన విశ్వవిద్యాలయంలో సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేష్ చిత్రపటానికి వీసీ మొక్కా జగన్నాథరావు పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి సంతాపంగా విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం డ్రైవర్ గా పని చేస్తున్న రాజేష్ గత కొన్ని నెలలుగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారని అన్నారు.

## ప్రపంచ స్థాయి పరిశోధన పద్ధతులు అలవర్చుకోవాలి



**నవంబర్ 13 :-** ప్రపంచమంతా కుగ్రామంగా ఉన్న నేటి ఆధునిక కాలంలో ప్రపంచ స్థాయి పరిశోధన పద్ధతులను అలవర్చుకుని సమాజహితమైన పరిశోధనలు భవితరాలకు అందించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఐఈఈఈ కామ్ సొక్ బెంగళూరు మరియు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సి.ఎస్.ఈ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ వర్క్ షాప్ ఆన్ లైన్ లో శుక్రవారం ప్రారంభించారు. "రిసెర్చ్ మెథడాలజీ అండ్ ఐఈఈఈ అథర్షిప్ ల్యాబ్" అనే అంశంపై జరిగే రెండు రోజుల అంతర్జాతీయ సదస్సుకు అర్గనైజర్ అండ్ కన్వీనర్ గా సి.ఎస్.ఈ అధ్యాపకురాలు, ఐఈఈఈ మెంబర్ టి.త్రిత్వజ్యోతికిరణ్ వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. ప్రపంచంలోని 160 కి పైగా దేశాలలో 4,19,000 మందికి పైగా సభ్యులు సాంకేతిక ప్రమాణాలు, వృత్తి పరమైన మరియు విద్యా కార్యకలాపాలతో ఐఈఈఈ లో ఉన్నారని అన్నారు. ఇంజనీరింగ్, కంప్యూటింగ్ మరియు సాంకేతిక సమాచారంలో ఎంతో విశిష్ట చరిత్ర కలిగిన ఐఈఈఈ సొసైటీతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తొలిసారిగా అంతర్జాతీయ వర్క్ షాపును నిర్వహించడం హర్షనీయమని అన్నారు.

## రాజ్యాంగ ఫలాలను అందుకోవాలి



**నవంబర్ 26:-** భారత రాజ్యాంగం అందించిన ఫలాలను ప్రజలందరూ అందుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాల యంలో గురువారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో భారత రాజ్యాంగ నమూన వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ విశ్వవిద్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లా డుతూ ప్రపంచ దేశాలు గర్వించదగినది భారత రాజ్యాంగమని అన్నారు.

## మంత్రి బాలినేనిని మర్యాదపూర్వకంగా కలిసిన వీసీ



**నవంబర్ 19 :-** ఏపీ ఇంధన, అటవీ మరియు పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డిని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం మంత్రి కార్యాలయంలో కలిసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. పర్యావరణ పరంగా విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దుతున్న విధానాన్ని వివరించారు. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ కోవిడ్ కాలంలో చేపట్టిన విజ్ఞాన కార్యక్రమాలు, వెబినార్ల విశేషాలను తెలియజేశారు. భూగర్భ శాస్త్రజ్ఞుడిగా తన అనుభవాలను సంబంధిత మంత్రిత్వ శాఖకు ఎప్పుడు అవసరమైన ఉపయోగించుకోవచ్చుని చెప్పారు. సమాజ హితం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడానికి తన వంతు కృషి చేస్తానని అని తెలియజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింత పాటుపడాలని వీసీకి అభినందనలు తెలిపారు.

## విజ్ఞానంతో గ్రామాలను అభివృద్ధి చేద్దాం



**నవంబర్ 23 :-** గ్రామీణ ప్రాంతాలలో సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకొని వ్యాపార నైపుణ్యాలను, పెట్టుబడులను అభివృద్ధి పరచి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను సోమవారం ప్రారంభించారు. కేస్ డిస్కషన్ మెథడాలజీ అనే అంశంపై జరిగే ఈ ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా ఆచార్య చేతన్, ఆచార్య ఎస్.టేకి వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మరియు మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ కు మధ్య విద్యాపరమైన, పరిశోధనపరమైన అవగాహన ఒప్పందం జరిగిందని అన్నారు. ఎంవోయు తరువాత జరుగుతున్న తొలి కార్యక్రమం ఈ ఐదురోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ అని చెప్పారు.

**వేల అవరోధాలను అధిగమించినప్పుడే సౌశీల్య నిర్మాణం సాధ్యమౌతుంది.**

# మనసు కవి ఆత్రేయ



**నవంబర్ 19:-** మనసు మర్మాలను తాను తెలుసుకొని సామన్యులకు అర్థమయ్యే భాషలో అందరి మనస్సులను ఆకర్షించిన మనసు కవి ఆత్రేయ అని తెలుగు సాహిత్యానికి ఆత్రేయ విశేషమైన కృషి చేసారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు అన్నారు. విశ్వవిద్యాలయం సౌజన్యంతో మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ వారి నిర్వహణలో "సాహిత్య ఆచార్య ఆత్రేయ" అనే అంతర్జాతీయ అంతర్జాల సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు, సంచాలకులుగా డా.దొంతరాజు లక్ష్మీనరసమ్మ, డా.కె.వి.యన్.డి.వరప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు హాజరై ఉపన్యసించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రోత్సాహంతో ఆచార్య ఆత్రేయ శత జయంతిని పురస్కరించుకొని చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఆచార్య ఆత్రేయగా సినీరంగ ప్రవేశం చేసిన కిళాంబి వెంకట నరసింహాచార్యులు బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు.

## యునిక్ రాజ్యాంగం భారత రాజ్యాంగం



**నవంబర్ 26 :-** భారత రాజ్యాంగం అపూర్వమైన శక్తి కలిగిన రాజ్యాంగమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని 290 ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు నుండి ప్రోగ్రామ్ అధికారులతో ఆన్ లైన్ లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం నుండి వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఈసీ హాల్ లో నుండి ప్రోగ్రామ్ అధికారులతో ఆన్ లైన్ లో భారత రాజ్యాంగ ప్రమాణాన్ని చేయించారు. వీసీ మాట్లాడుతూ భారతరాజ్యాంగం ఎంతో శక్తివంతమైన రాజ్యాంగమని అన్నారు. దృఢమైన రాజ్యాంగ వ్యవస్థ భారతదేశానికి ఉందని చెప్పారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**నవంబర్ 27 :-** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విజ్ఞానంలో అభివృద్ధిని సాధించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం రిసెర్చ్ ఇషఢ్యస్ ఇన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై అంతర్జాతీయ ఆన్ లైన్ సెమినార్ ను నిర్వహించారు. దీనికి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అధ్యాపకులు టి.త్రిత్వజ్యోతికిరణ్ కన్వీనర్ గా, వెబ్ మాస్టర్ ఎం.శ్రీనివాసరావు కోకన్వీనర్ గా వ్యవహరించారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు. నైపుణ్యాలను మెరుగుపర్చడానికి వాస్తవ ప్రపంచ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం ఉత్తమ మార్గమని అన్నారు. సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మకంగా మార్చాలని చెప్పారు.

## ఐ.ఎస్.ఓ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను పరిశీలించిన వీసీ



**నవంబర్ 27 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ సర్టిఫికేషను సాధించేందుకు సిబ్బంది అంతా చురుగ్గా పని చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ స్థాయిలో ఐ.ఎస్.ఓ ఇంటర్నెల్ ఆడిటింగ్ కమిటీ శిక్షణ కార్యక్రమాన్ని కంప్యూటర్ సెంటర్ లో నిర్వహించారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అంతర్గత ఆడిటింగ్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి విశ్వవిద్యాలయ నాణ్యత ప్రమాణాలను తెలుసుకొనేందుకు ఈ అంతర్గత ఆడిటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

# డిసెంబర్

## ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలిద్దాం



**డిసెంబర్ 1 :-** ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించడం లో యువత కీలక పాత్రను పోషించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రపంచదేశాలను వణికించిన మహమ్మారి ఎయిడ్స్ అని అన్నారు. గణాంకాల ప్రకారం ఎయిడ్స్ బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. ఎయిడ్స్ నిర్మూలనకు యువత పాటుపడాలని, ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు.

## వేగవంతమైన పరిపాలన అందిస్తాం



**డిసెంబర్ 2 :-** యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ మరియు డీన్ అకాడమిక్ అఫైర్స్ లు విశ్వవిద్యాలయానికి వెన్నుముక వంటివని వీటిని పటిష్ట పరిచి వేగవంతమైన సేవలను అందిస్తామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ మరియు డీన్ అకడమిక్ అఫైర్స్ కార్యాలయాలను విశ్వవిద్యాలయ కేంద్ర పరిపాలనా భవనం నుండి ఆధునిక హంగులతో రూపొంది ంచిన ఎమెనిటీస్ సెంటర్లోని కి బుధవారం మార్చడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిపాలనను వేగవంతం చేసేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

## గురువులు నిబద్ధతతో పని చేయాలి



**డిసెంబర్ 3 :-** గురువులు నిబద్ధతతో పని చేయాలని విశ్వవిద్యాలయాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం ఆర్ట్స్ అండ్ కామర్స్, ఇంజనీరింగ్ మరియు ఎడ్యుకేషన్ కళాశాల లకు చెందిన అధ్యాపకులతో వీసీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన ఈ సమావేశంలో వీసీ మాట్లాడుతూ కోవిడ్ కాలంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఎన్నో విద్య, విజ్ఞాన, సేవా కార్యక్రమాలను నిర్వహించారని అభినందనలు తెలిపారు.

## అనుబంధ కళాశాలలకు జెగేట్, జెస్టోర్ సేవలు



**డిసెంబర్ 2 :-** విద్యాపరమైన అభివృద్ధిలో భాగంగా జె స్టోర్, జెగేట్ సేవలను ఉభయగోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలలో పరిశోధకులకు అందిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై జెస్టోర్, జెగేట్ సేవలను అనుబంధ కళాశాలలకు షేర్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లోని పరిశోధకులను ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలియజేశారు. విశ్వవిద్యాలయం కి సంబంధించిన విద్యాపరమైన సేవలను అభివృద్ధి పరచడానికి జెగేట్, జెస్టోర్ సేవలను అందిస్తున్నామని చెప్పారు.

## 2020లోనే ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ సాధించాలి



**డిసెంబర్ 5 :-** 2020 వ సంవత్సరంలోనే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ సర్టిఫికేషను సాధించేందుకు సిబ్బంది అంతా చురుగ్గా పని చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ స్థాయిలో ఐ.ఎస్.ఓ మేనేజ్మెంట్ రివ్యూ నిర్వహించారు. దీనికి చైర్మన్ గా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, మేనేజ్మెంట్ రిప్రజెంటేటివ్స్ గా ఆచార్య కె.శ్రీ.రమేష్, డా.కె.వి. స్వామి వ్యవహరించారు. ఐఎస్ఓ కోఆర్డినేటర్ డా.వి.పెర్సిస్ రిపోర్ట్ ను ప్రజెంట్ చేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు మాట్లాడుతూ 2020నాటికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ గుర్తింపును సాధించాలనే లక్ష్యంతో పని చేయాలని చెప్పారు.

## విశ్వవిద్యాలయ అలుమ్ని ఏర్పాటు చేయాలి




**డిసెంబర్ 7 :-** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ప్రాంగణ కళాశాలల అలు మ్నిలను ఏర్పాటు చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేశారు. విశ్వ విద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ పూర్వ విద్యార్థుల సంఘమైన స్పృహ అలుమ్ని ఆసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర నాగేంద్ర కిషోర్ సోమవారం వీసీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా వీసీ ఆయనను సన్మానించి విశ్వ విద్యాలయ ప్రాంగణ కళాశాలలో అలుమ్ని స్థాపన మరియు కార్యక్రమాలపై సమగ్ర మైన కార్యచరణ రూపొందించాలని అని తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి నిదర్శనంగా ఉండే అలుమ్ని విశ్వ విద్యాలయ అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు.

## నన్నయలో కోవిడ్ పరీక్షలు



**డిసెంబర్ 7 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో కోవిడ్ పరీక్షలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రవి కుమార్ నిర్వహించారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై కోవిడ్ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించి నిర్వహకురాలు త్రిత్వ జ్యోతికిరణ్, డాక్టర్ రవి కుమార్ లను అభినందించారు.

## నన్నయ లో రూరల్ మేనేజ్మెంట్ కోర్సు ఏర్పాటు చేస్తాం



**డిసెంబర్ 8 :-** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం లో వచ్చే విద్యా సంవత్సరం నుండి రూరల్ మేనేజ్మెంట్ కోర్సును ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాల యంలో మంగళవారం 'గ్రామీణ నిర్వహణ పాఠ్య ప్రణాళిక వర్క్‌షాప్'ను నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ మరియు మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్ షాప్ కి ముఖ్య అతిథిగా వీసీ హాజరై ఉపన్యసించారు.

## ఏలూరు ఘటనపై అధ్యయనం చేయండి

### అధ్యయన కమిటీకి వీసీ సూచన



**డిసెంబర్ 9 :-** ఏలూరులో అంతుచిక్కని వ్యాధితో అస్వస్థకు గురైన ఘటనపై అధ్యయనం చేసి సమగ్రమైన నివేదికను అందించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాల యంలో బుధవారం అన్ని విభాగాల అధ్యాపకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. దీనిలో వీసీ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు ప్రాంతంలో అనారోగ్య సమస్య పై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. విశ్వవిద్యాల యం సామాజిక బాధ్యతగా ఏలూరులోని అనారోగ్య సమస్య పై అధ్యయనం చేస్తూ మరో వైపు ప్రజలకు భరోసా కల్పించాలని చెప్పారు. విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో సేవలు అందించాలన్నారు. యూనివర్శిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అధ్యాపకులు డా.ఎ.మట్టారెడ్డి అధ్వర్యంలో ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఈసీ మెంబర్లు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**అనుభవం పెరిగే కొద్దీ 'మానవ ప్రయత్నం' లోనే సర్వం ఇమిడి ఉన్నట్లు అనిపిస్తుంది.**

## కోవిడ్ వ్యాప్తిని అరికడదాం



**డిసెంబర్ 9 :-** స్వీయ నియంత్రణతో కోవిడ్ 19 వ్యాప్తిని అరికడదామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం ఎన్ఎస్ఎస్ విభాగం సంబంద్ హెల్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వెబినార్ నిర్వహించారు. 'ఇంపాక్ట్ అఫ్ స్విట్టింగ్ ఆన్? కోవిడ్ 19' అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ లో వీసీ ఉపన్యసించారు. కోవిడ్ 19ను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వైరస్ లను వ్యాప్తి చేయడంలో మన అజాగ్రత్త లే ప్రధాన మార్గాలు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డా. బి కెజియారాణి మరియు ఉభయగోదావరి జిల్లాల ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.

## నాక్ లో మంచి గ్రేడ్ సాధించాలి

**డిసెంబర్ 9 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ సాధించే దిశగా విశ్వవిద్యాలయ నాక్ కమిటీ సభ్యులంతా సమష్టిగా కృషి చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయ నాక్ గుర్తింపుకు సబంధించి మెంటార్ యూనివర్సిటీగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో "పరామర్శ్ ప్రోగ్రామ్" పేరుతో నాక్ కన్సల్టెంట్ ఆచార్య వి.కృష్ణ మూర్తి గురువారం విశ్వవిద్యాలయానికి విచ్చేసారు. కన్సల్టెంట్ ఆచార్య వి.కృష్ణ మూర్తి అనుభవాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వీసీ ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, నాక్ కోఆర్డినేటర్ ఆచార్య కొట్టి శ్రీరమేష్, ఎగ్జిక్యూటీవ్ కోఆర్డినేటర్ డా.కె.వి.స్వామి, నాక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీవవైవిధ్యంలో రిమోట్ సెన్సింగ్ పరిజ్ఞానం



**డిసెంబర్ 10 :-** జీవవైవిధ్యం మరియు పరిరక్షణలో రిమోట్ సెన్సింగ్ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం బోటనీ విభాగం మరియు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. 'ట్రెండ్స్ అండ్ టెక్నిక్స్ ఇన్ బయోడైవర్సిటీ అసెస్మెంట్' అనే అంశంపై జరిగిన ఈ వెబినార్ కు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు. రిమోట్ సెన్సింగ్ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని జీవవైవిధ్యం పరిరక్షణలో విశేషమైన మార్పు తీసుకురావచ్చని అన్నారు.

## వీసీని కలిసిన రెడ్ క్రాస్ చైర్మన్




**డిసెంబర్ 12 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ను తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వై.వి.రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. రెడ్ క్రాస్ మాస్కులను వీసీకి అందజేసి విశ్వవిద్యాలయాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం మరియు రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రెడ్ క్రాస్ బస్ షెల్టర్ ను త్వరలో పూర్తి చేయాలని అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో రెడ్ క్రాస్ సేవలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఉభయగోదావరి జిల్లా విద్యా కేంద్రంగా ఉన్న నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు పాల్గొన్నారు.

## ఏయూ వీసీని మర్యాదపూర్వకంగా కలిసిన రిజిస్ట్రార్



**డిసెంబర్ 12 :-** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం వీసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కీలకమైన వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్ పదవులను చేపట్టిన తొలి వ్యక్తిగా, విద్యావేత్తగా, ఉత్తమ పరిశోధకులుగా ప్రసాదరెడ్డి ఉన్నారని అన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయాన్ని మరింత అభివృద్ధిలోనికి తీసుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. విశ్వ విద్యాలయానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

## నన్నయ లో ఐ.ఎస్.ఓ ఫైనల్ ఆడిట్



**డిసెంబర్ 16 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఐ.ఎస్.ఓ సర్టిఫికేషనులో భాగంగా ఫైనల్ ఆడిట్ పూర్తి అయిందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కంప్యూటర్ ల్యాబ్ లో ఐ.ఎస్.ఓ ఫైనల్ ఆడిట్ ముగింపు సమావేశాన్ని ఆన్లైన్ లో నిర్వహించారు. దీనికి చైర్మన్ గా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై వివరాలను తెలియజేస్తారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఐఎస్ఓ సర్టిఫికేషన్ కోసం రెండు రోజుల ఫైనల్ ఆడిట్ ను నిర్వహించడం జరిగిందని అన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన పెరగాలి



**డిసెంబర్ 15 :-** క్యాన్సర్ పై అవగాహన మరింత పెరగాలని, విద్యావంతులు క్యాన్సర్ పై అవగాహన పెంచుతూ సమాజాన్ని చైతన్యవంతం చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం మరియు సంజీవని ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "క్యాన్సర్ నివారణ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన" వెబినార్ ను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. క్యాన్సర్ వ్యాధితో అనేకమంది మరణిస్తున్నారని క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ కాన్సర్ వంటి విషయాలను బహిర్గతం చేయడానికి సిగ్గు పడతారని తద్వారా భవిష్యత్తులో ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని చెప్పారు.

## చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు



**డిసెంబర్ 15 :-** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రుల హృదయాలలో చిరస్మరణీయులుగా ఉంటారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ ఈసీ హాల్లో మంగళవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసిన వీసీ



**డిసెంబర్ 15 :-** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డిగ్రీ నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు చేశారు. మంగళవారం వీసీ కార్యాలయంలో ఆయన ఫలితాలు విడుదల చేసి వివరాలను తెలియజేశారు. డిగ్రీ నాలుగవ సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థుల పరీక్ష ఫలితాలను విడుదల చేసామని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని 25854 మంది విద్యార్థులు డిగ్రీ పరీక్షలు వ్రాసారని వారిలో 15630 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు చెప్పారు. ఉత్తీర్ణతా శాతం 60.40 గా ఉందని తెలిపారు.

## ఈ-కంటెంట్ తో విజ్ఞానాన్ని అందించాలి

**డిసెంబర్ 16 :-** గిరిజన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విజ్ఞానాన్ని అందించేందుకు ఈ-కంటెంట్ విధానాన్ని అభివృద్ధి పరచాలని వీసీ ఆచార్య జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'ట్రైబల్ ప్రాంతాల నుండి విద్యార్థులకు వర్చువల్ టీచింగ్ యొక్క సవాళ్ళపై అంతర్జాతీయ ఇ-కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ ఆన్లైన్ సమావేశం బుధవారం ప్రారంభమైంది. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో నూతన విద్యా విధానాలు వెలుగులోనికి వచ్చాయని, సాంకేతిక విద్య ప్రగతి వైపు అడుగులు వేస్తున్నామని వీసీ అన్నారు. భారతదేశంలో గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో నేటికీ సాంకేతిక పరిజ్ఞానం పూర్తిగా అందుబాటులో లేదని కాబట్టి ఈ కంటెంట్ పాఠ్యాంశాలను అభివృద్ధి పరచాలని చెప్పారు.

## నన్నయలో సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్



**డిసెంబర్ 17 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లో సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్కును ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన సాంకేతిక నైపుణ్య శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీలో సాఫ్ట్వేర్ పార్క్ ను ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ ఎ.వి. మల్లేశ్వరరావు గురువారం విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విశ్వవిద్యాలయంలోని వనరులను, వసతులను ఆయన పరిశీలించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో ఈసీ హాల్ లో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. వీసీ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలకు విద్యా కేంద్రంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్ ను ఏర్పాటు చేయడానికి సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా వారు పూర్తి సహకారాన్ని అందించాలని అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఒక శిక్షణా కేంద్రాన్ని విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి గోదావరి జిల్లాల విద్యార్థులకు సాంకేతిక అభివృద్ధిలో మెరుగైన శిక్షణను అందించాలని తెలిపారు. తద్వారా పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలలో నన్నయ విద్యార్థులు ఉన్నత శ్రేణి ఉద్యోగాలను అధిరోహించగలరని అన్నారు. సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా వారికి అన్ని సాఫ్ట్వేర్ సంస్థలతో సంబంధాలు ఉంటాయని వాటిని విద్యార్థుల శిక్షణ, ఉద్యోగావకాశాలకు ఉపయోగించాలని కోరారు.

## 20న ఏపీ సెట్



**డిసెంబర్ 18 :-** ఏపీ సెట్ (స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్) 2020 పరీక్షలను కోవిడ్ నిబంధనలను పాటిస్తూ పకడ్బందీగా నిర్వహించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో ఏపీ సెట్ చీఫ్ సూపరింటెండెంట్ సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ ఏపీ సెట్ ను ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లావ్యాప్తంగా 5980 మంది విద్యార్థులు సెట్ వ్రాస్తారని చెప్పారు. జిల్లాలో 11 పరీక్షా కేంద్రాల ద్వారా ఏపీ సెట్ పరీక్షలు జరుగుతాయి అని తెలిపారు.

## అందరికీ ఉన్నత విద్యను అందించాలి

**డిసెంబర్ 19 :-** నాణ్యమైన ఉన్నత విద్యను అందరికీ అందుబాటులోనికి తీసుకువెళ్ళాలని తద్వారా విజ్ఞానవంతమైన ఆలోచనలతో సుస్థిరమైన దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వ విద్యాలయంలో శనివారం "ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య నిష్పత్తిలో స్థూల నమోదు మెరుగుదల కోసం విధానాలు మరియు వ్యూహాలు" అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. యూనివర్సిటీ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐ.క్యూఎస్.సి) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రారంభోపన్యాసకులుగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఐ.క్యూఎస్.సి కోఆర్డినేటర్ ఆచార్య కె.ఎస్.రమేష్, ఎక్సిక్యూటీవ్ కోఆర్డినేటర్ డా.కె.వి.స్వామి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్ పర్సన్ ఆచార్య టి.లక్ష్మమ్మ, ఎమ్మెల్సీ రాముసూర్యరావు, ప్రిన్సిపాల్ డా.ఎస్.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సెట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన వీసీ



**డిసెంబర్ 20 :-** రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల లో జరిగిన ఏపీ స్టేట్ (స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్) 2020 పరీక్ష కేంద్రాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, కోవిడ్ నిబంధనల అమలు తదితర అంశాలపై ఆరాతీశారు. దీనిలో వీసీ మాట్లాడుతూ ఏపీ సెట్ పరీక్షకు జిల్లావ్యాప్తంగా 5980 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 4454 మంది విద్యార్థులు సెట్ రాశారని చెప్పారు. జిల్లాలో 11 పరీక్షా కేంద్రాల ద్వారా ఏపీ సెట్ పరీక్షలు జరిగాయని తెలిపారు.

బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించండి.
బలహీనపరిచే ప్రతి ఆలోచనను తిరస్కరించండి.

## థాయ్ బాక్సింగ్‌లో నన్నయ విద్యార్థిని ప్రతిభ



**డిసెంబర్ 19 :-** తూర్పుగోదావరి జిల్లా థాయ్ బాక్సింగ్ పోటీలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగానికి చెందిన ఎం.తులసి స్వర్ణపతకాన్ని సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, డా.ఎన్.రాజశేఖర్ విద్యార్థిని అభినందించారు.

## నన్నయలో వైఎస్ జన్మదినోత్సవ వేడుకలు



**డిసెంబర్ 21 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన సీఎం పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించి దేశంలోనే ఏ రాష్ట్రంలోను లేని విధంగా సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నారని అన్నారు.

## నన్నయ బ్లడ్ డోనార్ హబ్ ప్రారంభం



**డిసెంబర్ 21 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం బ్లడ్ డోనార్ హబ్ ను ప్రారంభించామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయంలో సీఎం జగన్మోహరెడ్డి పుట్టినరోజు వేడుకలలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన బ్లడ్ డోనార్ మొబైల్ యాప్ వెబ్‌సైట్ లను వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాటాడుతూ ముఖ్యమంత్రి జననేత జగన్మోహనరెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని రాష్ట్ర విశ్వవిద్యాల యాలలో ఎక్కడా లేని విధంగా ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో బ్లడ్ డోనార్ హబ్ ను ఏర్పాటు చేసామని చెప్పారు. అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరమైన అభ్యర్థులు ఈ బ్లడ్ డోనార్ మొబైల్ యాప్ మరియు వెబ్‌సైట్‌లను ఉపయోగించి డోనార్లను సంప్రదించి రక్తాన్ని పొందవచ్చునని అన్నారు.

## 'డయిల్ అప్ నన్నయ'టోల్ ఫ్రీ



**డిసెంబర్ 22 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలతో అతిపెద్ద విశ్వవిద్యాలయంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సమాచారాన్ని సులభంగా తెలియజేసేందుకు 'డయిల్ అప్ నన్నయ' టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. మంగళవారం డయిల్ అప్ నన్నయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం ఈసీ హాల్ లో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై డయిల్ అప్ నన్నయ టోల్ ఫ్రీ సేవలను ప్రారంభించి దీనికి సంబంధించిన వివరాలను తెలియజేసారు. డయిల్ అప్ నన్నయ టోల్ ఫ్రీ నెంబర్ 1800 891 1801 ద్వారా విశ్వవిద్యాలయ సమాచారాన్ని ఉచితంగా తెలిసుకోవాచ్చునని చెప్పారు.

## అన్ని శాస్త్రాలకూ గణిత శాస్త్రం అమ్మవంటిది



**డిసెంబర్ 22 :-** అన్ని శాస్త్రాలకు గణిత శాస్త్రం అమ్మవంటిదని ఎంతో విస్తృత పరిధి, ప్రాధాన్యతలు గణితశాస్త్రానికి ఉన్నాయని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి మరియు జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రిసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మేథమెటికల్ సైన్సెస్ అనే అంశంపై జాతీయ వెబినార్ ను నిర్వహించారు. విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ వెబినార్ కు డా.కె.రేవతి వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ వంటి గణితశాస్త్ర మేధావిని ప్రపంచానికి అందించినది భారతదేశమని కొనియాడారు.

## నన్నయ వీసీని కలిసిన ఆచార్య కృష్ణమాచారి



**డిసెంబర్ 23 :-** స్వామి రామనంద్ తీర్థ మరత్వాడా యూనివర్సిటీ, నాందేడ్ మహారాష్ట్రకు చెందిన జీయాలజీ ఆచార్యుడు ఎస్.కె.జి. కృష్ణమాచారి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ను మర్యాదపూర్వకంగా కలిసారు. విశ్వవిద్యాలయంలో బుధవారం వీసీ కార్యలయంలో ఆయన్ను కలిసిన అభినందనలు తెలియజేసారు.

## సామాజిక సర్వే రిపోర్ట్ ఆవిష్కరించిన వీసీ



**డిసెంబర్ 23 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ఆచార్యులు ఆచార్య ఎస్.టేకి, సాహిత్యవేత్త సన్నిధానం శాస్త్రి సంయుక్త ఆధ్వర్యంలో "రాజమహేంద్రవరంలోని తుమ్మలోవ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సామాజిక మరియు ఆర్థిక విశ్లేషణ" చేపట్టారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం సర్వే రిపోర్టును వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని తుమ్మలోవ వీధిలో సామాజిక, ఆర్థిక అంశాలపై యూనివర్సిటీ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. సర్వే రిపోర్ట్ ప్రకారం ఈ వీధిలో మగ మరియు ఆడపిల్లలు సమానంగా ఉండటం అభివృద్ధికి చిహ్నమని తెలిపారు. అక్షరాస్యులు 85 శాతం మంది ఉన్నారని, ఉన్నత విద్యను అభ్యసించే వారు అధికంగా ఉన్నారని చెప్పారు. కష్టపడే తత్వం, పిల్లలను విద్యా ఉద్యోగాలలో ప్రావీణ్యులను చేయడం వంటి విషయాలలో ముందున్నారని అన్నారు.

## ఉన్నత విద్య మార్పుకు ఇదే సమయం




**డిసెంబర్ 28 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉన్నత విద్యలో నాణ్యతను పెంచేందుకు, విద్యా వ్యవస్థ మార్పుకు ఇదే చక్కని సమయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో "ఎ.కె.ఎన్.యు లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్"ను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి హాజరై లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ సీడీలను ఆవిష్కరించారు. అలాగే యూనివర్సిటీ వన్ ఇయర్ ప్రోగ్రాస్ రిపోర్టు పుస్తకాన్ని మరియు డా.ఎం.గోపాలకృష్ణ రచించిన విలువలతో కూడిన విద్య పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఆచార్య మొక్కా జగన్నాథరావు బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విశ్వవిద్యాలయాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్రంలో ఎక్కువ వెబినార్లు నిర్వహించి కోవిడ్ సమయంలో విజ్ఞానాన్ని వికసింపచేసారని వీసీకి అభినందనలు తెలియజేసారు. విద్యా వ్యవస్థలో మార్పుకు నూతన జాతీయ విద్యా విధానం దోహదపడుతుందని భావిస్తున్నామన్నారు.

# నన్నయకు ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్



**డిసెంబర్ 29 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టేండర్డేషన్) 9001-2015 సర్టిఫికేషన్ లభించిందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయం కన్వేన్షన్ సెంటర్ లో ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్ లను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ 2020 సంవత్సరంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సాధించిన గొప్ప విజయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరంలోనికి అడుగుపెట్టి 2021లో కచ్చితంగా నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ ను సాధించాలని తెలిపారు. విశ్వవిద్యాలయ ఐ.ఎస్.ఓ కోర్ కమిటీ కోఆర్డినేటర్ డా.వి.పెర్సిస్, కోర్ కమిటీ సభ్యులు డా.కె.దీప్తి, డా.సి.హెచ్.ఎన్.కె.భవాని, ఎం.బాలకృష్ణ, గౌతమ్ నాయుడు లను సన్మానించి, శిక్షణ పూర్తి చేసుకున్న ఇంటర్నల్ ఆడిటర్లుకు సర్టిఫికెట్లును అందజేసారు.

## నన్నయ విద్యార్థినికి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ లో స్వర్ణ పతకం



**డిసెంబర్ 29 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పోలిటికల్ సైన్స్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎం.తులసి రాష్ట్రస్థాయి థాయ్ బాక్సింగ్ పోటీలలో స్వర్ణపతకాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో తులసి ని వీసీ శాలువాతో సన్మానించి స్వర్ణ పతకాన్ని, సర్టిఫికెట్టును అందించి అభినందనలు తెలియజేసారు.

## ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



**డిసెంబర్ 30 :-** ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు ప్రణాళికబద్ధంగా ప్రయత్నాలు చేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్ అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి కన్వీనర్ గా వ్యవహిరించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని దానికి తగిన విధంగా మార్గనిర్దేశం చేసుకొని లక్ష్యాలను సాధించాలని చెప్పారు.

## రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఎంపికైన నన్నయ విద్యార్థి



**డిసెంబర్ 30 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ ఆర్.దినేష్ మణి సాయి ప్రి రిపబ్లిక్ డే పెరెడ్ సెలక్షన్స్ లో ప్రతిభను కనపరచి రిపబ్లిక్ డే పెరెడ్ కు ఎంపికయ్యాడు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణిలు మణిసాయిని అభినందించారు.

## డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసిన వీసీ



**డిసెంబర్ 30 :-** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు చేశారు. బుధవారం వీసీ కార్యాలయంలో ఆయన ఫలితాలు విడుదల చేసి వివరాలను తెలియజేశారు. డిగ్రీ రెండవ సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థుల పరీక్ష ఫలితాలను విడుదల చేసామని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని 31656 మంది విద్యార్థులు డిగ్రీ పరీక్షలు వ్రాసారని వారిలో 16150 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఉత్తీర్ణతా శాతం 51.02 గా ఉందన్నారు. పరీక్ష ఫలితాల వివరాలను యూనివర్సిటీవెబ్సైట్ www.aknu.edu.in ద్వారా పొందవచ్చు నని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.లింగారెడ్డి, తాడేపల్లిగూడెం ప్రత్యేక అధికారి ఆచార్య కొట్టి శ్రీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**మోసంతో దేనినీ సాధించలేం. అప్రతిహతమైన శక్తి ద్వారా మాత్రమే సాధించగలం!**
**అసహనం వలన ప్రయోజనం ఏమీలేదు. ఓర్పు వలన మాత్రమే విజయం లభిస్తుంది.**

# యేసు మార్గం ఆదర్శనీయం

## వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు



**డిసెంబర్ 31 :-** యేసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో పయనించి భూలోకంలో జీవితాన్ని కొనసాగించాలని, ఏసు మార్గం ఆదర్శనీయమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గురువారం విశ్వవిద్యాలయంలో అంతర్జాల క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి, పిఆర్ఓ పువ్వుల ఆనంద్ కోఆర్డినేటర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించవలెను, ప్రయాసపడి భారం మోయు సమస్త జనులారా నా యొద్దకు రండి అంటూ యేసు క్రీస్తు చూపిన శాంతి సత్య బోధలు లోకానికి వెలుగు గా నిలిచాయని అన్నారు. ఎలైవ్ గాస్పల్ క్రిస్టియన్ బ్యాండ్ వారు ప్రత్యేక క్రిస్మస్ గీతాలను ఆలపించారు. ముఖ్య వాక్యోపదేశకులు గా రెవరెండ్ డాక్టర్ నోవా ఎన్ ఆర్ డి క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు. రెవ. కృపా విల్సన్ శిరింగి ముగింపు ప్రార్థన చేసి క్రిస్మస్ దీవెనలు అందించారు.

## జనవరి 2021

### నూతన ఆలోచనలతో

# వర్సిటీని అభివృద్ధి చేద్దాం

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



**జనవరి 1 :-** నూతన సంవత్సరం 2021లో నూతన ఆలోచనలతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేద్దామని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. నూతన సంవత్సరం 2021 సందర్భంగా విశ్వ విద్యాలయ సిబ్బందికి ప్రత్యేక అల్పా హారాన్ని ఏర్పాటు చేసారు. విశ్వ విద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విభాగాల వారిగా కేంద్ర పరి పాలన భవనంలోని కార్యలయాల్లో వీసీ, రిజిస్ట్రార్ లను కలిసి శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరంలో మేలు జరగాలని, నూతన విద్యా విధానాలతో అభివృద్ధి సాధించాలని శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ మరియు అనుబంధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### యూనివర్సల్ విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



**జనవరి 4 :-** ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారి అనుభవాలను ఆన్ లైన్ లెక్చర్స్ రూపంలో విద్యార్థులకు అందించి వారిలో విశ్వజనీనమైన విజ్ఞానాన్ని నింపాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ను మంగళవారం వీసీ పరిశీలించారు. ఇంజనీరింగ్ అడ్మిషన్లు జరుగుతున్న నేపధ్యంలో విద్యార్థులకు అవసరమైన వసతులు, వనరులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధ్యాపకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వీసీ మాట్లాడుతూ విశ్వజనీనమైన విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడమే విశ్వవిద్యాలయాల విధి అని అన్నారు. ప్రిపరేషన్ లేకుండా ఏ అధ్యాపకుడు క్లాసుకి రాకూడదని స్పష్టం చేసారు. క్యాంపస్ లో నూతనంగా నిర్మిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని వీసీ పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని ఇంజనీర్లుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, విభాగాధిపతులు, విభాగాధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### వీసీకి పూర్వ విద్యార్థుల అభినందనలు



**జనవరి 5 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ ను సాధించిన ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ను విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థులు సన్మానించి అభినందనలు తెలియజేసారు. మంగళవారం వీసీ కార్యలయంలో క్రీడాపరిశోధకులు, స్పృహసైకాలజీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సుంకర నాగేంద్ర కిషోర్, విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థి వైశ్య సేవా సదనం నూతన అధ్యక్షులు గాదె కిషోర్ లు వీసీ ని మర్యాదపూర్వకంగా కలిసి విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ గుర్తింపును సాధించినందుకు శాలువాతో సన్మానించి అభినందించారు. ఉన్నత ప్రమాణాలు, విలువలతో విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధి ఆచార్య మొక్కా జగన్నాథరావు పాటుపడుతున్నారని కొనియాడారు.

### ఇంజనీరింగ్‌కు గణితం మూలస్తంభం

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



**జనవరి 6 :-** అన్ని శాస్త్రాలలోను గణితశాస్త్రానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని ముఖ్యంగా ఇంజనీరింగ్ యొక్క మూలస్తంభం గణితశాస్త్రమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మ్యాథ్మెటికల్ సైన్సెస్ అండ్ ఇంజనీరింగ్ అప్లికేషన్స్" అనే అంశంపై రెండు రోజుల నేషనల్ వెబినార్ ను బుధవారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్ అధ్యక్షులుగా, డా.జి.వెంకట రావు కన్వీనర్ గా వ్యవహరించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వీసీ హాజరై ఉపన్యసించారు. అన్ని శాస్త్రాలకు గణితం అమృవంటిదని, గణితశాస్త్రానికి విస్తృత పరిధి ప్రాధాన్యం ఉంటాయని అన్నారు.

### గూడెం ప్లేస్మెంట్ డ్రైవ్‌కు స్పందన



**జనవరి 6 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ లో నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్ కు మంచి స్పందన వచ్చింది. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రోత్సాహంతో క్యాంపస్ ప్రత్యేకాధికారి ఆచార్య కొట్టి శ్రీరమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలను ఆచార్య కొట్టి శ్రీరమేష్ తెలియజేసారు. 10వ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, ఎంబీఏ వంటి అన్ని కేటగిరీల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిర్వహించామని చెప్పారు. 2016 నుండి 2020 మధ్య బి.ఎస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసిన 18 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని అన్నారు. అలాగే టెన్త్, ఇంటర్మీడియట్ కు చెందిన 24 మంది విద్యార్థులు ఆయా పోస్టులకు ఎంపికయ్యారని చెప్పారు. సర్టిఫికెట్లు ఫెరిఫికేషన్, ఇంటర్వ్యూ నిర్వహించి క్యాంపస్ ప్రాంగణంలోనే వీరికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించామని తెలిపారు. వీసీ ప్రోత్సాహంతో భవిష్యత్ లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ లో మరిన్ని ప్లేస్మెంట్ డ్రైవ్ లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా కంపెనీల హెచ్.ఆర్ లు, క్యాంపస్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### నన్నయలో బిందు మాధవికి పిహెచ్.డి పూర్తి



**జనవరి 7 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగం నుండి దంగేటి బిందు మాధవి పిహెచ్.డి పూర్తి చేసారని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం వీసీ జగన్నాథరావు చేతులమీదిగా పిహెచ్.డి పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ డిపార్టమెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆచార్యులు ఎస్.టెకి పర్యావేక్షణలో బిందు మాధవి "కొబ్బరి పీచు పరిశ్రమ – ఆర్థిక నిర్వహణ" అనే అంశంపై పరిశోధన చేసారని అన్నారు. స్థానిక పరిస్థితులకు తగినట్లుగా చక్కని పరిశోధన చేసిన బిందు మాధవిని, ఆచార్య ఎస్.టెకిని వీసీ అభినందించారు.

### హిజ్రాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ



**జనవరి 8 :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రాజమహేంద్రవరంలోని క్వారీ మార్కెట్ వద్ద హిజ్రాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సహకారంతో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు ముఖ్య అతిథిగా హాజరై హిజ్రాలకు నిత్యావసర వస్తువులను అందజేసారు. రాజమహేంద్రవరం పరిసరప్రాంతాల్లోని 150 మంది హిజ్రాలు పాల్గొని నిత్యావసర వస్తువులను అందుకున్నారు. చిన్నతరహా కుటీర పరిశ్రమగా విస్తరాకుల తయారీ మిషనును విశ్వవిద్యాలయం నుండి అందించాలని తమకు ఉపాధి కల్పించాలని వారు కోరారు. దీనిపై రిజిస్ట్రార్ బట్టు గంగారావు మాట్లాడుతూ సమాజంలో అందరికీ గౌరవంగా జీవించే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందని దానిని హిజ్రాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్వయం ఉపాధితో జీవించాలనే ఆలోచన చాలా మంచిదని దానికి విశ్వవిద్యాలయం సహకరిస్తుందని చెప్పారు. వారు కోరినట్లు కుటీర పరిశ్రమకు కావల్సిన సహకారాన్ని ఎన్.ఎస్.ఎస్ నుండి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి, ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.

నన్నయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఇవే మా హార్దిక శుభాకాంక్షలు !!

రాజమండ్రి, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in